మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం

దిన పత్రిక

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : నంద కిషోర్ సంపుటి : 08 సంచిక : 97 శుక్రవారం 19 - 09 - 2025 పేజీలు: 8 వెల: 4

## దేశవ్యాప్తంగా పథకం ప్రకారం ఓట్ల చోరీ జరిగింది



2లో..

# ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు

- విద్యార్థులకు..అన్నదానం
- రక్తదాన శిబిరం...ఏర్పాటు
- సేవా కార్యక్రమాలను చేపట్టడం హర్షణీయం
- ఏపీ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్





(మన గళం,కర్నూలు సిటి,రూరల్) : భారత ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. వి.ఆర్.మల్టీ స్పెషాలిటి హాస్పిటల్,వి.ఆర్.హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటిల సంయుక్త ఆధ్వర్యంలో అన్నదాన,రక్తదాన కార్యక్రమాలు జరిగాయి. నగర శివార్లలోని జి.పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల సమీపానున్నవిజ్ఞాన పీఠంలో ఉంటోన్న విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. అనంతరం నగరంలోని స్థానిక వి.ఆర్.మల్టీ స్పెషాలిటి హాస్పిటల్ లో రక్తదాన శిబిరం జరిగింది. ఈ సందర్భంగా భాజపా నేత,ఏ.పి. ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నగరూరు రాఘవేంద్ర మాట్లాడుతూ దేశ ప్రగతికి పాటు పడుతూ ప్రధాని మోదీ ప్రపంచ వ్యాప్తంగా విశేషమైన కీర్తి, ప్రతిష్టలను సముపార్జించారని కొనియా డారు. ఆయన జన్మదిన సందర్భంగా తాము సైతం ఆసుపత్రులు,పాఠశాలల్లో సేవా కార్యక్రమాలను చేశామన్నారు. పిల్లలకు బిజెపి ఓబిసి యువమోర్చా నేతలు రఘు, వీరప్ప,తదితరులు అన్నదానం లాంటి సేవా కార్యక్రమాలు చేయడం హర్షణీయమన్నారు. భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలను విరివిగా చేపట్టి,భాజపా శ్రేణులు తమ సేవా గుణాన్ని చాటుకోవాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం రక్తదానం చేసిన దాతకు సర్టిఫికెట్ ను అందజేసి, అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర భాజపా అధికార ప్రతినిధి డాక్టర్ వినూష రెడ్డి,తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు మాలతి,తదితరులు పాల్గొన్నారు.





## నేపాల్‌కు భారత్ అండగా ఉంటుంది

- ఇటీవల ప్రాణనష్టంపై తీవ్ర సంతాపం వ్యక్తం చేసిన మోదీ
- శాంతి స్థాపన ప్రయత్నాలకు భారత్ మద్దతు ఉంటుందని స్పష్టం

మన గళం, న్యూఢిల్లీ : కష్టకాలంలో ఉన్న పొరుగు దేశం నేపాల్‌కు భారత్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హామీ ఇచ్చారు. ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వ నూతన ప్రధానిగా నియమితులైన సుశీల కర్కితో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. ఈ సంభాషణ ఎంతో ఆత్మీయంగా, భరోసా ఇచ్చేదిగా జరిగిందని ప్రధాని మోదీ తెలిపారు. ఇటీవల నేపాల్‌లో జరిగిన నిరసనలు, సంభవించిన ప్రాణనష్టం పట్ల ప్రధాని మోదీ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ క్లిష్ట సమయంలో నేపాల్‌కు

2 లో..

## ఏపీ లిక్కర్ స్కామ్ లోకి ఈడీ ఎంట్రీ



- ఏపీ, తెలంగాణ సహా 5 రాష్ట్రాల్లో విస్తృత సోదాలు

మన గళం డెస్క్ : ఏపీ మద్యం కుంభకోణం కేసు దర్యాప్తులో కీలక మలుపు చోటుచేసుకుంది. ఈ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగంలోకి దిగింది. ఏపీ, తెలంగాణ సహా మొత్తం ఐదు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహిస్తుండటం కలకలం రేపుతోంది. ఈ కుంభకోణంతో

2 లో..

## శ్రీశైల దేవస్థానం నూతన చైర్మన్‌గా ఎంపికైన పోతుగుంట రమేష్ నాయుడు

- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అభినందనలు



మన గళం, శ్రీశైలం : రాష్ట్రం లోని రెండవ ప్రముఖ దేవాలయంగా అభివృద్ధి చెందిన శ్రీశైల శ్రీ భ్రమరాంబ, మల్లికార్జున స్వామి పాలకమండలి చైర్మన్ గా ఎంపికైన పోతుగుంట రమేష్ నాయుడుకు గురువారం నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి శుభాకాంక్షలు తెలిపారు. అన్నమయ్య జిల్లా రాజంపేటకు చెందిన రమేష్ నాయుడును రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీశైల దేవస్థానం పాలకమండలి చైర్మన్ గా నియమిచడం మంచి పరిణామం అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. మొదటి నుంచి రమేష్ నాయుడు ఆర్ ఎస్ ఎస్ లో చురుకైన కార్యకర్త, ఆర్ ఎస్ ఎస్ అనుబంధ విభాగాల్లో బాధ్యతగా పనిచేస్తూ నంద్యాల జిల్లా బీజేపీ ఇంచార్జ్‌గా ప్రస్తుతం రమేష్ నాయుడు పనిచేస్తున్నారు. రమేష్ నాయుడు పర్యవేక్షణలో శ్రీశైల పుణ్య క్షేత్రం అభివృద్ధిలో ముందుకు సాగాలని కోరుకుంటున్నానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

## మిథున్ రెడ్డిని సిట్ కస్టడీకి అప్పగిస్తూ కోర్టు ఆదేశాలు

- రెండు రోజుల పాటు కస్టడీకి అనుమతించిన ఏసీబీ కోర్టు



మన గళం, అమరావతి : రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మద్యం కేసు దర్యాప్తులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న మిథున్‌రెడ్డిని రెండు రోజుల పాటు పోలీసు కస్టడీకి అప్పగిస్తూ విజయవాడలోని ఏసీబీ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. కేసు విచారణను మరింత లోతుగా జరిపేందుకు నిందితుడిని తమ కస్టడీకి ఇవ్వాలని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) దాఖలు చేసిన పిటిషన్‌పై న్యాయస్థానం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. సిట్ ఐదు రోజుల పాటు కస్టడీకి కోరితే... కోర్టు రెండు రోజుల కస్టడీకి అనుమతించింది. కోర్టు అనుమతితో, సిట్ అధికారులు మిథున్‌రెడ్డిని

2 లో..

## ఆన్‌లైన్‌లో ఓట్లు తొలగించలేరు



రాహుల్ గాంధీ ఆరోపణలు నిరాధారం: కేంద్ర ఎన్నికల సంఘం

మన గళం, న్యూఢిల్లీ : ఓటర్ల జాబితాలో అవకతవకలు జరుగుతున్నాయంటూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలను కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) తీవ్రంగా ఖండించింది. ఈ ఆరోపణలు

2 లో..

## పాకిస్థాన్‌తో సౌదీ సంచలన ఒప్పందం భారత్ అప్రమత్తం!



మన గళం, ఇంటర్నెట్ డెస్క్: పశ్చిమాసియా రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇస్లామిక్

## 2047లో ఫస్ట్ ప్లేస్‌లో భారత్



మన గళం, అమరావతి : జీఎస్టీ 2.0 సంస్కరణలను స్వాగతిస్తూ ఏపీ అసెంబ్లీలో చేసిన తీర్మానంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడారు. దేశంలో తొలిసారిగా జీఎస్టీ 2.0 సంస్కరణలపై ఏపీ శాసనసభ తీర్మానం చేసిందని తెలిపారు.

2 లో..

## నెల్లూరు పెరమన రోడ్డు ప్రమాదంపై స్పందించిన ప్రభుత్వం

- మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం



మన గళం, అమరావతి : నెల్లూరు జిల్లా పెరమన వద్ద టిప్పర్, కారు ఢీకొని ఏడుగురు దుర్మరణం చెందిన ఘోర రోడ్డు ప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించింది. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు అండగా నిలుస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థిక సహాయం ప్రకటించారు. ఈ ప్రమాదానికి సంబంధించిన వివరాలను మంత్రి నారాయణ ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. టిప్పర్ లారీ, కారు ఢీకొన్న తీరును, ప్రమాద తీవ్రతను ఆయన సీఎంకు వివరించారు. ఈ విషాద ఘటన గురించి తెలుసుకున్న ముఖ్యమంత్రి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇస్తూ, మృతుల కుటుంబాలకు తక్షణ సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా, మరణించిన ప్రతి ఒక్కరి కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియాను ప్రభుత్వం ప్రకటించింది. కష్టకాలంలో ఉన్న బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

# నేపాల్‌కు భారత్ అండగా ఉంటుంది

అండగా నిలుస్తామని, అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. నేపాల్‌లో శాంతి, స్థిరత్వాన్ని పునరుద్ధరించేందుకు సుశీల కర్కి చేస్తున్న ప్రయత్నాలకు భారత్ పూర్తి అండదండలు అందిస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. ఈ సంభాషణ వివరాలను ప్రధాని మోదీ స్వయంగా 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. "నేపాల్ తాత్కాలిక ప్రభుత్వ ప్రధాని సుశీల కర్కితో ఆత్మీయంగా మాట్లాడాను. ఇటీవల జరిగిన ప్రాణనష్టంపై నా ప్రగాఢ సానుభూతిని తెలియజేశాను. శాంతి, స్థిరత్వాన్ని నెలకొల్పే ఆమె ప్రయత్నాలకు మా సంపూర్ణ మద్దతు ఉంటుందని మరోసారి హామీ ఇచ్చాను" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. అదేవిధంగా, శుక్రవారం జరగనున్న నేపాల్ జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సుశీల కర్కికి, నేపాల్ ప్రజలకు ప్రధాని మోదీ ముందుగానే శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఏపీ లిక్కర్ స్కామ్ లోకి ఈడీ ఎంట్రీ




సంబంధం ఉన్న నిందితుల సంస్థలు, వారి కార్యాలయాలే లక్ష్యంగా ఈడీ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, ఢిల్లీ రాష్ట్రాల్లోని దాదాపు 20 ప్రదేశాలలో ఈ సోదాలు జరుగుతున్నట్లు సమాచారం. మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు చేసేందుకు ఈడీ ఈ కేసును సుమోటోగా స్వీకరించినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా, ఈ కేసును ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారిస్తున్న విషయం తెలిసిందే. సిట్ ఇప్పటివరకు ఈ కేసులో 29 మంది వ్యక్తులు, 19 సంస్థలను నిందితులుగా గుర్తించింది. వీరిలో 12 మందిని అరెస్టు చేయగా, ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, బాలాజీ గోవిందప్ప, పైలా దిలీప్ బెయిల్‌పై విడుదలయ్యారు. చెవిరెడ్డి భాస్కరరెడ్డి, మిథున్ రెడ్డి, వెంకటేశ్ నాయుడు సహా మిగిలిన 8 మంది నిందితులు ఇంకా జ్యుడీషియల్ కస్టడీలోనే ఉన్నారు. సిట్ దర్యాప్తు కొనసాగుతుండగానే, ఇప్పుడు ఈడీ కూడా రంగంలోకి దిగడంతో ఈ కేసులో మరిన్ని కీలక పరిణామాలు చోటుచేసుకునే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఆన్‌లైన్‌లో ఓట్లు తొలగించలేరు




పూర్తిగా నిరాధారమైనవని, అవాస్తవమని స్పష్టం చేసింది. ప్రజలను తప్పుదోవ పట్టించేలా రాహుల్ మాట్లాడుతున్నారని ఈసీ వ్యాఖ్యానించింది. ఈ మేరకు ఎన్నికల సంఘం ఓ ప్రకటన విడుదల చేసింది. ఆన్‌లైన్ విధానంలో ఓట్లను నేరుగా తొలగించడం సాధ్యం కాదని తేల్చిచెప్పింది. ఓటరు వ్యక్తిగతంగా దరఖాస్తు చేసుకుని, క్షేత్రస్థాయి విచారణ పూర్తయ్యాకే జాబితా నుంచి పేరును తొలగించడం జరుగుతుందని వివరించింది. ఈ ప్రక్రియ లేకుండా ఓట్లను తొలగించడం కుదరదని స్పష్టం చేసింది. కర్ణాటకలోని అలంద్ నియోజకవర్గంలో ఓట్ల తొలగింపు జరిగిందన్న రాహుల్ ఆరోపణలపై కూడా ఈసీ స్పందించింది. వాస్తవానికి, 2023లో ఆ నియోజకవర్గంలో జరిగిన అక్రమాలను గుర్తించి, బయటపెట్టిందే తామని గుర్తుచేసింది. ఓట్ల తొలగింపునకు కొందరు ప్రయత్నించిన ఘటనపై తామే స్వయంగా కేసు నమోదు చేయించి ఎఫ్ఐఆర్ దాఖలు చేశామని తెలిపింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌ను రాహుల్ గాంధీ లక్ష్యంగా చేసుకోవడం దురదృష్టకరమని ఈసీ వర్గాలు పేర్కొన్నాయి. అలంద్‌లో ఘటన జరిగి ఏడాది గడిచిందని, కానీ జ్ఞానేశ్ కుమార్ సీఈసీగా బాధ్యతలు చేపట్టి కేవలం ఆరు నెలలే అవుతోందని ఈసీ వర్గాలు గుర్తుచేశాయి. సంబంధం లేని విషయంలో ఆయనపై ఆరోపణలు చేయడం సరికాదని అభిప్రాయపడ్డాయి.

# మిథున్ రెడ్డిని సిట్ కస్టడీకి అప్పగిస్తూ కోర్టు ఆదేశాలు



శుక్ర, శనివారాల్లో తమ అదుపులోకి తీసుకుని విచారించనున్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విచారించవచ్చని కోర్టు తెలిపింది. ఈ రెండు రోజుల విచారణలో మద్యం కేసుకు సంబంధించిన కీలక సమాచారాన్ని రాబట్టాలని సిట్ అధికారులు భావిస్తున్నారు. ఈ కేసులో మిథున్‌రెడ్డి పాత్ర, ఇతర నిందితులతో ఉన్న సంబంధాలపై ప్రధానంగా దృష్టి సారించి ప్రశ్నలు సంధించే అవకాశం ఉంది. గత కొద్ది రోజులుగా ఈ కేసు దర్యాప్తును వేగవంతం చేసిన సిట్, మిథున్‌రెడ్డిని విచారించడం ద్వారా మరిన్ని ఆధారాలు సేకరించవచ్చని భావిస్తోంది. కోర్టు ఆదేశాల నేపథ్యంలో, నిందితుడిని కస్టడీకి తీసుకుని విచారణ జరిపేందుకు సిట్ బృందం ఏర్పాట్లు చేస్తోంది. ఈ విచారణ అనంతరం కేసులో మరిన్ని కొత్త విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని దర్యాప్తు వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# పాకిస్థాన్‌తో సౌదీ సంచలన ఒప్పందం...

దేశాలైన పాకిస్థాన్, సౌదీ అరేబియా ఒక కీలకమైన వ్యూహాత్మక పరస్పర రక్షణ ఒప్పందంపై సంతకాలు చేశాయి. బుధవారం సౌదీ రాజధాని రియాద్‌లో ఈ ఒప్పందం కుదిరింది. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, సౌదీ యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. దీని ప్రకారం, ఈ రెండు దేశాల్లో ఏ ఒక్కరిపైనా బయటి శక్తులు దాడి చేసినా, దానిని తమ ఇద్దరిపై జరిగిన దాడిగా పరిగణిస్తారు. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ సౌదీ పర్యటన సందర్భంగా ఈ ఒప్పందాన్ని ఖరారు చేశారు. అనంతరం ఇరు దేశాలు ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. "ఈ ప్రాంతంలో, ప్రపంచంలో శాంతి భద్రతలను సాధించడమే లక్ష్యంగా ఈ ఒప్పందం కుదిరింది. ఇరు దేశాల మధ్య రక్షణ సహకారాన్ని పెంపొందించుకోవడంతో పాటు, ఎలాంటి దాడినైనా ఉమ్మడిగా ఎదుర్కోవడానికి ఇది దోహదపడుతుంది" అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పరిణామంపై భారత ప్రభుత్వం ఆచితూచి స్పందించింది. సౌదీ అరేబియాతో భారత్‌కు సత్సంబంధాలు ఉన్న నేపథ్యంలో, పాకిస్థాన్‌తో ఆ దేశం చేసుకున్న రక్షణ ఒప్పందాన్ని నిశితంగా గమనిస్తున్నట్లు తెలిపింది. మీడియా అడిగిన ప్రశ్నలకు విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పందిస్తూ "ఈ పరిణామం వల్ల మన జాతీయ భద్రతతో పాటు, ప్రాంతీయ, ప్రపంచ స్థిరత్వంపై ఎలాంటి ప్రభావం ఉంటుందో అధ్యయనం చేస్తాం. అన్ని రంగాల్లోనూ భారతదేశ జాతీయ ప్రయోజనాలను, సమగ్ర భద్రతను కాపాడటానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని స్పష్టం చేశారు. ఇటీవల దోహాలో 40 ఇస్లామిక్ దేశాలతో జరిగిన సమావేశం తర్వాత ఈ ఒప్పందం జరగడం గమనార్హం. ఖతార్‌లో హమాస్ నేతలపై ఇజ్రాయెల్ దాడి అనంతరం, నాటో తరహాలో ఒక సైనిక కూటమిని ఏర్పాటు చేయాలని ఆ సమావేశంలో నిర్ణయించారు. ఇస్లామిక్ దేశాల్లో అణ్వాయుధ సామర్థ్యం ఉన్న ఏకైక దేశం పాకిస్థాన్ కావడం ఈ ఒప్పందానికి మరింత ప్రాధాన్యతను చేకూర్చింది.



# 2047లో ఫస్ట్ ప్లేస్‌లో భారత్




జీఎస్టీ 2.0 కొత్త శ్లాబుల వల్ల జరిగే ప్రయోజనాల గురించి శాసనసభ ద్వారా రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. తన రాజకీయ జీవితంలో మొదటిసారి ఇలాంటి జీఎస్టీ సవరణలు చూశానని చెప్పుకొచ్చారు.

గతంలో డబ్బులు లేనప్పుడు ట్యాక్స్ వేసేవారని.. దీంతో ప్రజలు ఇబ్బందులు పడేవారని తెలిపారు. ఆర్థిక సంస్కరణలు, టెక్నాలజీ, సవరణలను అమలు చేయడానికి తాను ముందు ఉంటానని ఉద్ఘాటించారు. ఎవరైతే సంపద సృష్టించలేరో వారికి సంక్షేమం ఇచ్చే అర్హత లేదని చమత్కరించారు. జీఎస్టీ స్లాబ్‌లలో మార్పు వస్తే ఇబ్బందులు వస్తాయని.. ఆదాయం తగ్గుతుందని ఆర్థిక శాఖ అధికారులు తనకు మొదట చెప్పారని గుర్తుచేశారు. అయితే వారితో దేశమే తొలి ప్రాధాన్యమని .. దాని తర్వాతే ఆదాయమని తాను చెప్పానని అన్నారు. ముందు ఏపీ నుంచి అధికారులు వెళ్లి జీఎస్టీ 2.0 సంస్కరణలకు మద్దతు ఇవ్వాలని ఆదేశించినట్లు చెప్పారు. ఐదు టైర్ల స్లాబ్‌ల నుంచి 2 స్లాబ్‌లకు జీఎస్టీని మార్చడం వల్ల 140 కోట్ల మందికి మేలు జరుగుతుందని తెలిపారు. ఈసారి అన్ని పండుగలు ఘనంగా చేసుకునే అవకాశం వస్తుందని చెప్పుకొచ్చారు. గతంలో సంక్రాంతికి కానుక ఇచ్చామని... ఈరోజు జీఎస్టీ సవరణలతో 12 శాతంలో ఉన్న వారు సున్నా శాతం జీఎస్టీ కిందకు వచ్చేస్తారని తెలిపారు. కొంతమందే ఇలాంటి జీఎస్టీ సవరణలు చేయగలుగుతారని... అలాంటి వారిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముందుంటారని ఉద్ఘాటించారు.

11 సంవత్సరాల్లో ప్రధాని మోదీ నిర్ణయాలు చూస్తే ట్యాక్స్ పేయర్స్ 130 శాతం మంది పెరిగారని వివరించారు. జీఎస్టీ బిల్లులు 207 శాతం పెరిగాయని... ఈరోజు రూ.22.08 లక్షల కోట్ల ఆదాయం జీఎస్టీ ద్వారా వస్తోందని వెల్లడించారు. అన్ని రాష్ట్రప్రభుత్వాలకు జీఎస్టీ 2.0 సవరణలను వివరించిన తర్వాతనే ఆమోదించారని తెలిపారు. ఇంకా కొంచెం కష్టపడితే డబుల్ డిజిట్స్ సాధించే ఏకైక దేశం భారతదేశమే అవుతుందని నొక్కిచెప్పారు సీఎం చంద్రబాబు. జీఎస్టీ సవరణలు ఎలా ఉపయోగపడతాయో ప్రజలకు చెప్పాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సూచించారు. నిత్యావసరాల్లో చాలా వరకూ ప్రజలకు బెనిఫిట్ లభిస్తుందని తెలిపారు. కార్లు, ఏసీలు, ఫ్రిడ్జ్‌లపై 28 నుంచి 18 శాతం జీఎస్టీ తగ్గుతుందని.. దీంతో మధ్యతరగతి వారు కూడా ఏసీలు వినియోగించడానికి ముందుకు వస్తారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# దేశవ్యాప్తంగా పథకం ప్రకారం ఓట్ల చోరీ జరిగింది

- ప్రధాని మోదీపై షర్మిల తీవ్ర ఆరోపణలు
- బీజేపీకి ఈసీ కీలుబొమ్మ అని షర్మిల మండిపాటు
- నకిలీ లాగిన్లతో ఓట్లు తొలగించడం ఉగ్రవాద చర్యతో సమానమని ఫైర్



మన గళం, అమరావతి : కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై, భారత ఎన్నికల సంఘం (ఈసీఐ)పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సంచలన ఆరోపణలు చేశారు. దేశంలో పథకం ప్రకారం ఓట్ల చోరీ జరిగిందని, దీని వెనుక ప్రధాని మోదీ ఉన్నారని ఆమె తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఓట్ల తొలగింపు వ్యవహారంపై ఆధారాలతో మాట్లాడుతుంటే, ప్రధాని మోదీ బండారం బయటపడుతోందని గురువారం ఎక్స్ వేదికగా వ్యాఖ్యానించారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన ఎన్నికల సంఘం, బీజేపీకి కీలుబొమ్మగా మారిందని షర్మిల ఆరోపించారు. లక్షలాది మంది ఓటు హక్కును కాలరాస్తూ, బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. "ప్రధాని మోదీ కోసం అవసరమైన చోట దొంగ ఓట్లు సృష్టించడం, కాంగ్రెస్‌కు అనుకూలమైన చోట ఓట్లు తొలగించడం ద్వారా ఈసీ తన స్వయంప్రతిపత్తిని కోల్పోయింది" అని ఆమె పేర్కొన్నారు. కర్ణాటకలోని అలంద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుస్తుందనే ఉద్దేశంతోనే, నకిలీ లాగిన్ల ద్వారా సుమారు 6 వేల ఓట్లను తొలగించారని ఆమె ఆరోపించారు. సాఫ్ట్‌వేర్‌ను హైజాక్ చేసి, ఆటోమేటెడ్ ప్రోగ్రామింగ్ ద్వారా ఓట్లను తొలగించడం దేశద్రోహంతో సమానమని షర్మిల అభిప్రాయపడ్డారు. నకిలీ ధృవపత్రాలు, తప్పుడు ఫోన్ నంబర్లతో ఓట్లను అక్రమంగా తొలగించడాన్ని ఉగ్రవాద చర్యగా ఆమె అభివర్ణించారు. రాహుల్ గాంధీ డిమాండ్ చేసిన విధంగా, తొలగించిన ఓటర్ల పూర్తి వివరాలను, వాటికి ఉపయోగించిన ఫోన్ నంబర్లు, ఓటీపీల సమాచారాన్ని వారం రోజుల్లోగా బహిర్గతం చేయాలని ఆమె ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేశారు. అలా చేయని పక్షంలో, ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తున్న వారికి ఈసీనే స్వయంగా రక్షణ కల్పిస్తున్నట్లు భావించాల్సి ఉంటుందని షర్మిల హెచ్చరించారు.

# మీకు అధికారం ఇచ్చింది ఇందుకేనా?: జగన్

మన గళం, అమరావతి : ప్రభుత్వం పేదలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని, గతంలో తాము పంపిణీ చేసిన ఇళ్ల స్థలాల పట్టాలను రద్దు చేస్తోందని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పేదల సొంతింటి కలను నాశనం చేయడానికే చంద్రబాబుకు ప్రజలు అధికారం ఇచ్చారా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఇది పేదలకు ఇచ్చే ప్రభుత్వం కాదని, వారికి ఉన్నవాటిని లాక్కునే 'రద్దుల ప్రభుత్వం' అని మరోసారి రుజువైందని ఆయన విమర్శించారు. గురువారం ఆయన విడుదల చేసిన ఒక ప్రకటనలో, ప్రస్తుత ప్రభుత్వ విధానాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "పేద అక్కచెల్లెమ్మలకు రిజిస్ట్రేషన్ చేసి మరీ ఇచ్చిన ఇళ్ల స్థలాలను రద్దు చేసే అధికారం మీకు ఎవరు ఇచ్చారు? వాళ్లు ఇళ్లు కట్టుకునేలా అండగా నిలబడాల్సింది పోయి, మా హయాంలో ఇచ్చిన స్థలాలను లాక్కుంటారా? వారి ఉసురు పోసుకుంటారా?" అంటూ ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ నిర్ణయాన్ని తక్షణం వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తమ ప్రభుత్వ హయాంలో చేపట్టిన "పేదలందరికీ ఇళ్లు" కార్యక్రమం వివరాలను జగన్ వెల్లడించారు. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 71.8 వేల ఎకరాల భూమిని సేకరించి, 31.19 లక్షల మంది పేద మహిళలకు వారి పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించి పట్టాలు అందించామని గుర్తుచేశారు. కేవలం భూమి కొనుగోలుకే రూ. 11,871 కోట్లు ఖర్చు చేశామని, ఈ స్థలాల ప్రస్తుత మార్కెట్ విలువ రూ. 1.5 లక్షల కోట్ల కంటే ఎక్కువే ఉంటుందని ఆయన అంచనా వేశారు. కొన్ని ప్రాంతాల్లో ఒక్కో పట్టా విలువ రూ. 10 లక్షల నుంచి రూ. 15 లక్షల వరకు ఉందని తెలిపారు. తమ ఐదేళ్ల పాలనలో ఇళ్ల స్థలాల కోసం ఎక్కడా ధర్నాలు, ఆందోళనలు కనిపించకపోవడమే తమ చిత్తశుద్ధికి నిదర్శనమని జగన్ పేర్కొన్నారు. ఇళ్ల నిర్మాణంలోనూ తమ ప్రభుత్వం రికార్డు సృష్టించిందని జగన్ తెలిపారు. మొత్తం 21.75 లక్షల ఇళ్ల నిర్మాణానికి అనుమతులు ఇచ్చి పనులు ప్రారంభిస్తే, రాష్ట్రంలో 17,005 కొత్త కాలనీలు రూపుదిద్దుకున్నాయని వివరించారు. కరోనా వంటి తీవ్రమైన సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొని కూడా, తమ ఐదేళ్ల పాలనలో 9 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేశామని ఆయన తెలిపారు. 2023 అక్టోబర్ 12న ఒకే రోజు 7,43,396 ఇళ్లను ప్రారంభించి చరిత్ర సృష్టించామని, చంద్రబాబు తన జీవితంలో ఎప్పుడైనా ఇలాంటి ఘనత సాధించారా అని ప్రశ్నించారు. మిగిలిన ఇళ్ల నిర్మాణాన్ని ప్రస్తుత ప్రభుత్వం ఎందుకు నిలిపివేసిందని, ఇది పేదల ఆశలను వమ్ము చేయడం కాదా అని నిలదీశారు.

లబ్ధిదారులకు అందించిన ఆర్థిక చేయూత గురించి కూడా జగన్ ప్రస్తావించారు.

## 22 నుంచి దసరా మహోత్సవాలు



మనగళం, కర్నూలు సిటీ : దసరా మహోత్సవాలు ఈ నెల 22వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని డి.లక్ష్మీనరసింహ శర్మ తెలిపారు. మహోత్సవాలు అక్టోబర్ 2వ తేదీ వరకు కొనసాగుతాయన్నారు. కర్నూలు సూర్యనారాయణ స్వామి దేవాలయంలో మహాగౌరీ అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవములు శ్రీవిద్యా సంప్రదాయానుసారం విశేషముగా నిర్వహించబడునని ఆయన తెలిపారు. పది రోజులపాటు అమ్మవారికి ప్రాతఃకాలంలో అభిషేకము, విశేష అర్చనలు, శ్రీ లలితా సహస్రనామార్చనలు, రాత్రికాలము షోడషోపచార పూజ, సహస్రనామార్చన, ప్రతి రోజు ఒక విశేష ద్రవ్యముచే అర్చన మహా మంగళ హారతులు చేపడుతామన్నారు. ప్రతి రోజు లఘు శ్రీచక్ర పూజ పాదుకానుష్టాన పూజలు జరుగును. విశేష దినములయందు కుమారీపూజ, సువాసినీ పూజ, ప్రతిరోజు చండీ సప్తశతి పారాయణం కార్యక్రములు నిర్వహించబడును. శరత్కాలము నందు చేసే అమ్మవారి జపం, అర్చనలు, హెూమాలు విశేషమైన ఫలితములు ఇవ్వగలవని చెప్పారు. ఈ నవరాత్రులలో చేసే దేవీ అనుష్ఠానము, ఉపాసనలు పూజలవలన సమస్తమైన దారిద్ర్య, దుఃఖ, భయాదులు, శత్రు, రుణ, రోగ బాధలు తొలిగిపోయి ఆయురారోగ్య ఐశ్వర్య భోగభాగ్యాలు లభిస్తాయని వివరించారు. 22-09-2025 సోమవారం (బాలాత్రిపురసుందరి) వక్కలతో అర్చన ఉంటుందన్నారు. అదేవిధంగా, 23న అన్నపూర్ణాదేవి పసుపు కొమ్ములతో అర్చన, 24న (గాయత్రి దేవీ) కొబ్బరికాయలతో అర్చన, 25న గాజులతో అర్చన, 26న మహాలక్ష్మి ధనలక్ష్మి పూజ, 27న రవికలతో అర్చన, కుమారి పూజ, 28న రాజశ్యామల అలంకారం, సువాసిని పూజ, 28న రాజశ్యామల అలంకారం, సువాసిని పూజ పూజ, 29న సరస్వతి పూజ , పుస్తక పూజ, 30న మహాదుర్గ అలంకరణ, నిమ్మకాయలతో అర్చన ఉంటుందన్నారు. అదేవిధంగా 01-10-2025 బుధవారం చండీ హెూమం మహా పూర్ణహుతి, తమలపాకులతో అర్చన, 2వ తేదీ గురువారం విజయదశమి రాజరాజేశ్వరి అలంకరణ, శమీపూజ ఉంటుందని డి.లక్ష్మీనరసింహ శర్మ వివరించారు. ప్రతి రోజు ఉదయం 9 గం నుండి 10 గం వరకు లలిత సహస్రనామార్చన, 11:30 గం నుండి మధ్యాహ్నం 2 గం వరకు చండీ సప్తశతి పారాయణం, సాయంత్రం 6 గం నుండి రాత్రి 8 గం వరకు విశేష పూజలు, మహా మంగళ హారతి, తీర్ధ ప్రసాదాల వితరణ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. అమ్మవారికి పూజలు చేయాలనుకునే భక్తులు 8008774086 సెల్ నెంబర్ లో సంప్రదించాలని డి.లక్ష్మీనరసింహ శర్మ సూచించారు.

## ప్రకృతి ప్రేమికులకు ఉచితంగా మొక్కల పంపిణీ



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : కర్నూలు నగరాన్ని పచ్చదనంతో తీర్చిదిద్దే లక్ష్యంతో "స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా "హరిత ఆంధ్ర" పేరుతో ప్రత్యేక కార్యక్రమం చేపట్టినట్లు నగరపాలక కమిషనర్ పి. విశ్వనాథ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఇంటి మేడపై, అపార్టుమెంట్ల బాల్కనీలలో మొక్కలు, పండ్ల చెట్లు, కూరగాయలు పెంచే వారిని ప్రోత్సహించేందుకు ప్రత్యేక బహుమతులు అందజేయనున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు. ఆసక్తిగల వారు తమ వివరాలను సంబంధిత సచివాలయ పరిధిలోని శానిటేషన్ కార్యదర్శుల వద్ద నమోదు చేసుకోవాలని సూచించారు. నమోదైన తోటలను శానిటేషన్ కార్యదర్శులు, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు పరిశీలించి ఉత్తమమైన వారిని ఎంపిక చేస్తారని తెలిపారు. ఈ నెల 20న నగరపాలక సంస్థ కార్యాలయం, 16 శానిటేషన్ డివిజన్లలో పచ్చ సుంకేసుల/పెల్టోఫోరం, గుల్మోహర్/ఎర్ర సుంకేసుల, కొండతంగేడు, గంగరావి, సీతాఫలం, తపస్సి, కానుగ, జామ, వేప వంటి తొమ్మిది రకాల మొక్కలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రతి గృహం, కార్యాలయం, పాఠశాల, హాస్టల్ ఒక తోటగా మారితే, కర్నూలు నిజమైన స్వచ్ఛ హరిత నగరంగా అవతరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, వివిధ సంస్థలు తమ పరిసరాలను హరిత ప్రాంగణాలుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ లక్ష్య సాధనలో స్వయం సహాయక సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కమిషనర్ కోరారు.

## మున్సి పాలిటీ వర్కర్స్ తో సమానంగా వే తనాలు ఇవ్వాలి



మనగళం, కర్నూలు కలెక్టరేట్ : ఏపీ గ్రామ పంచయతీ వర్క ర్స్ ఫెడరేషన్( సీఐటీయూ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కలెక్టర్ కార్యాలయం వద్ద పంచాయతీ కార్మికులు ధర్నా చేశారు. అనంతరం డిప్యూటి కలెక్టర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు పి.యస్.రాధాక్రిష్ణ, యూనియన్ జిల్లా కార్యదర్శి బత కన్న మాట్లాడారు. మున్సి పాలిటీ వర్కర్స్ తో సమానంగా పంచాయతీ కార్మికులకు వే తనాలు ఇవ్వాలి డిమాండ్ చేశారు. పంచాయతీ వర్కర్స్ కనీస వేతనం రూ.26 వేలు ఇయివ్వాలని,పి.ఎఫ్.,ఈ. ఎస్.ఐ.సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా 680,142 జీఓలు అమలు చే యాలని,టెండర్ పద్ధతి ఎత్తివే యాలన్నారు. రాజకీయ వేధింపులు, తొలగింపులను ఆపాలని డిమాండ్ చేశారు.

## ఆర్పీలకు ఉద్యోగ భద్రత కల్పించాలి



మనగళం, కర్నూలు సిటీ : ఏపీ మెప్మా ఆర్పీ ఉద్యోగుల సంఘం మూడవ నగర మహాసభలు గురువారం కేకే భవన్ లో సంఘం జిల్లా నాయకురాలు ఎస్.శ్యామల అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా హాజరైన సీఐటీయూ జిల్లా కార్యదర్శి అంజిబాబు, శ్రామిక మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు పి.నిర్మల,జిల్లా నాయకుడు మాట్లాడారు. ఆర్పీలకు పెండింగ్ లో ఉన్న బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే రోజు రోజుకు ఆర్పీలపై పెరుగుతున్న పని భారాన్ని తగ్గించాలని, అధికారుల వేధింపులు ఆపాలన్నారు. రాజకీయ వేధింపులు ఆపాలి ఆపకపోతే ఆర్పీలు ఐక్యమై పోరాటాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆర్పీలు అనేక చోట్ల అవమానాలతో,అనారోగ్యాలతో బాధపడుతున్న ఈ ప్రభుత్వాలు ఏమి పట్టించుకోవడం లేదని ఆరోపించారు. నగర మహాసభ సందర్భంగా 15మందితో నూతన కమిటీ ఏర్పాటు చేశారు. కమిటీ కార్యదర్శిగా ఎస్.షబాన, అధ్యక్షురాలుగా లక్ష్మీబాయిని ఎన్నుకున్నారు.

## నగరపాలకలో "స్తన్యపాన గది" ఏర్పాటుకు చర్యలు



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : కర్నూలు నగరపాలక సంస్థ కార్యాలయానికి వచ్చే మహిళలు తమ శిశువులకు పాలు పట్టించుకునే సౌకర్యం లభించక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న విషయం నగరపాలక సంస్థ దృష్టికి రావడంతో, ప్రత్యేకంగా స్తన్యపాన గది ఏర్పాటుకు కమిషనర్ పి.విశ్వనాథ్ చర్యలు చేపట్టారు. గురువారం ఆయన స్వయంగా గదిని పరిశీలించి, అవసరమైన పనులను తక్షణమే చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తల్లి పాలే శిశువుకు ప్రథమ ఔషధమని, శిశువు ఆరోగ్యానికి, మానసిక వికాసానికి తల్లి పాలకన్నా మించినది లేదన్నారు. అయితే, వివిధ పనుల కోసం నగరపాలక కార్యాలయానికి వచ్చే తల్లులు తమ శిశువులకు పాలు పట్టించుకునే సౌకర్యవంతమైన గది లేకపోవడంతో, వారు పబ్లిక్ ప్రదేశాల్లో ఇబ్బందులు పడుతున్నారన్న విషయాన్ని తన దృష్టికి వచ్చిందన్నారు. ఈ మేరకు ప్రత్యేక గది ఏర్పాటుకు చర్యలు చేపట్టామని వెల్లడించారు. గదిలో తల్లులకు కావలసిన అన్ని సదుపాయాలు కల్పించనున్నామని, కటన్లు, స్ప్రింగ్ డోర్లు, సౌకర్యవంతమైన ఫర్నిచర్, ఫ్యాన్, సరిపడా వెలుతురు (లైటింగ్) వంటి సౌకర్యాలతో పాటు, తల్లులు ఇబ్బందిపడకుండా పూర్తిగా సురక్షితమైన వాతావరణం కల్పిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, డీఈఈ గిరిరాజ్, ఏఈ ఖాసిం వలి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన పిల్లలతోనే దేశ భవిష్యత్తు




మనగళం, కర్నూలు సిటీ : ఆరోగ్యవంతమైన పిల్లలే దేశ భవిష్యత్తుకు పునాది అని "స్వస్థనారీ-శశక్త్ పరివార్ అభియాన్" కర్నూలు మెడికల్ కాలేజ్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ మాధవి శ్యామల అన్నారు. గురువారం ఆసుపత్రి యందలి చిన్న పిల్లల విభాగం లో "స్వస్థనారీ-శశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమంలో బాగంగా "వ్యాధి నిరోధక టీకాల" పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లులకు సూచన చేస్తూ ప్రభుత్వం వేల రూపాయల విలువైన 11రకాల టీకాలను అందిస్తున్నదని చెప్పారు. దీని ద్వారా 12 రకాల వ్యాధులకు నుంచి పిల్లలకు రక్షణ కలుగుతుందన్నారు. ప్రతి తల్లి తమ బిడ్డలకు క్రమం తప్పకుండా వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని, తద్వారా పిల్లలు ఆ వ్యాధుల బారిన పడకుండా రక్షణ పొందుతారని తెలిపారు. ప్రతి తల్లి టీకా కోసం పిల్లలని తీసుకెళ్లినప్పుడు విధిగా ఇమ్మునైజేషన్ కార్డు తీసుకెళ్లాలని, షెడ్యూల్ ప్రకారం టీకా వేయించు కుంటేనే పూర్తి ఫలితాలు ఉంటాయని తెలిపారు. టీకాల టీకాల వల్లనే పోలియో, మశూచి, ధనుర్వాతము వంటి వ్యాధులను చాలావరకు నివారించగలిగామని, ప్రతి తల్లి తమ పిల్లలకు టీకాల విషయంలో నిర్లక్ష్యం వహించొద్దని సూచించారు. కార్యక్రమంలో పీడియాట్రిక్ విభాగపు ప్రొఫెసర్లు డాక్టర్ సుహాసిని, డాక్టర్ శారద అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ శ్రీలత , డాక్టర్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరు, కర్నూలు మార్కెట్ యార్డ్ లలో ఉల్లి విక్రయాలు

మనగళం, కర్నూలు సిటీ : సెప్టెంబర్ 19 వ తేదీన ఎమ్మిగనూరు మార్కెట్ యార్డ్ లో, 20 వ తేదీన కర్నూలు మార్కెట్ యార్డ్ లో ఉల్లి క్రయ, విక్రయాలు జరుగుతాయని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఉల్లి రైతులు తమ పంటను సెప్టెంబర్ 19 వ తేదీన ఎమ్మిగనూరు మార్కెట్ యార్డ్ కు, 20 వ తేదీన కర్నూలు మార్కెట్ యార్డ్ కు తీసుకువెళ్లవచ్చని జాయింట్ కలెక్టర్ తెలిపారు.

## అనధికార లేఅవుట్లను క్రమబద్ధీకరించాలి

- నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : నగరంలో అనధికార లేఅవుట్లను ఎల్.ఆర్.ఎస్. పథకం ద్వారా ప్రజలు క్రమబద్ధీకరించుకునేలా పట్టణ ప్రణాళిక విభాగ సిబ్బంది అవసరమైన చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ ఆదేశించారు. గురువారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పట్టణ విభాగ అధికారులు, ప్లానింగ్, అమినిటీస్, వెల్ఫేర్ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... నగరంలో 150 కి పైగా అనధికార లేఅవుట్లు ఉన్నాయని, వాటన్నింటినీ సంబంధిత ప్రజలు క్రమబద్ధీకరించుకునేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ముందుగా ప్లానింగ్, అమినిటీస్, వెల్ఫేర్ కార్యదర్శులు సంయుక్త బృందంగా ఏర్పడి, ఆయా సచివాలయ పరిధిలో అనధికార లేఅవుట్లు, నిర్మాణాలను త్వరితగతిన గుర్తించాలని ఆదేశించారు. అనంతరం ప్లానింగ్ కార్యదర్శులు సేకరించిన కచ్చితమైన వివరాలపై సంతకం చేసి అందించాలని స్పష్టం చేశారు. అక్రమ నిర్మాణదారులకు తుది నోటీసులు జారీ చేయాలని, ఎల్.ఆర్.ఎస్. పథకంలో నమోదు చేసుకోకపోతే చట్టపరంగా చర్యలు తీసుకోవడంలో ఉపేక్షించొద్దని హెచ్చరించారు. ఎల్.ఆర్.ఎస్. పథకానికి ఇప్పటివరకు 843 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. నగరంలో ఒక్క అక్రమ నిర్మాణం కూడా మిగలకుండా ఎల్.ఆర్.ఎస్. పథకం ద్వారా క్రమబద్ధీకరణ చేయాలని కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్. జి.వి. కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, డీసీపీ వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## కుల గణన చేపట్టాలి




మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు...జనగణనలో కుల గణన చేపట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సి.ఆర్.భవన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో గిడ్డయ్య మాట్లాడారు. వెనుకబడిన తరగతులకు సంబంధించి 143 కులాలు ఉన్నాయని, శ్రమశక్తితో సంపదను సృష్టించే వెనుకబడిన తరగతులను యంత్రాలుగా చూస్తున్నారే తప్ప రాజ్యాధికారంలో వారిని భాగస్వాములు చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. మన పక్కనే ఉన్న తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో అసెంబ్లీలో బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింప చేసుకొని జన గణనలో కులగణన చేసి జనాభా ప్రతిపాదిక ప్రకారం స్థానిక సంస్థల్లో సీట్లు కేటాయించాలని చూస్తూ ఉంటే, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి సర్కార్ పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. దేశంలో ఉన్న అందరూ ముఖ్యమంత్రుల కంటే నేనే సీనియర్ అని, రాష్ట్రంలో ఎస్సీల, బీ.సీ ల రాజకీయంగా ఎదుగుదలకు పాటుపడే ఏకైక పార్టీ మాదే అని గొప్పలు చెప్పుకునే చంద్రబాబు నాయుడు మరి కులగణన ఎందుకు చేయలేకపోతున్నారని ఆయన ప్రశ్నించారు. మన రాష్ట్రంలో కూడా కుల గణన చేసి జనాభా ప్రతిపాదికన స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ, ఉద్యోగ రిజర్వేషన్లు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో కులగన్న చేపట్టడానికి ప్రభుత్వం ముందుకు రావాలని కోరుతూ అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు,కుల సంఘాల నాయకులను ఆహ్వానించి రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తున్నట్లు ఆయన తెలియజేశారు. సమావేశం లో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మునెప్ప, నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసులు, నాయకులు రామాంజనేయులు, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు క్రీడాకారుడుని అభినందించిన శాప్ చైర్మన్



మనగళం, కర్నూలు సిటీ : బీహార్ లో ఈ నెల 4నుండి 8వ తేదీ వరకు జరిగిన జాతీయ స్థాయి మోడ్రన్ పెంటాథాలాన్ పోటీలలో జిల్లాకు చెందిన క్రీడాకారుడు వెంకట భరత్ అండర్-21 కేటగిరిలో బ్రాంజ్ మెడల్ సాధించినట్లు జిల్లా సంఘం కార్యదర్శి అవినాష్ శెట్టి తెలిపారు. ఈ సందర్భంగా విజయవాడ కేంద్రంగా గురువారం ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో శాప్ చైర్మన్ రవీ నాయుడు.... వెంకట భరత్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ క్రీడాకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

# ఎస్ఎఫ్ఐ నాయకుల అరెస్ట్ హేయం

మనగళం, కర్నూలు : ఆదోని మెడికల్ కాలేజ్ ప్రైవేటుపరం చేయకుండా ప్రభుత్వమే నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన కార్యక్రమం చేస్తుంటే పోలీసులు అరెస్ట్ చేయడం హేయమని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాఘవేంద్ర, అబ్దుల్లా ఓ ప్రకటనలో ఖండించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఉన్న మెడికల్ కాలేజ్ లను పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్షిప్ పేరుతో ప్రైవేటు పరం చేసేందుకు కంకణం కట్టుకుందని విమర్శించారు. దీంతో పేద బడుగు బలహీన వర్గ విద్యార్థులు వైద్య విద్యను దూరం కావడానికి అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదోని మెడికల్ కాలేజ్ ప్రైవేటుపరం చేయకుండా ప్రభుత్వమే నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన కార్యక్రమం చేస్తుంటే నాయకులను పోలీసులు అరెస్ట్ చేయడం ఎంత వరకు న్యాయమని ప్రశ్నించారు. అరెస్ట్ చేసిన నాయకులను వెంటనే భేషరతుగా విడుదల చేయాలని, పోలీసులు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆదోని మెడికల్ కాలేజ్ ప్రైవేట్ పరం కాకుండా ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు గళం విప్పాలన్నారు. ప్రభుత్వం ఈ విషయంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

# శ్రీశైల మల్లికార్జున స్వామి హుండీల లెక్కింపు





మనగళం శ్రీశైలం : ఈ రోజు (18.09.2025) జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ.3,46,96,431/- నగదు రాబడిగా లభించింది. కాగా ఈ హుండీల రాబడిని భక్తులు గత 29 రోజులలో (20.08.2025 నుండి 17.09.2025 వరకు) సమర్పించడం జరిగింది. అలాగే ఈ హుండీలో 131 గ్రాముల 300 మిల్లీగ్రాముల బంగారు, 5 కేజీల 50 గ్రాముల వెండి లభించాయి. అదేవిధంగా 2321 యుఎస్ఏ డాలర్లు, 57 మలేషియా రింగిట్స్, 20- కెనెడా డాలర్లు, 567 - కత్తార్ రియాల్స్, 845- యుఏఈ దిర్హామ్స్, 15- ఆస్ట్రేలియా డాలర్లు, 30 ఈరోస్, 165 - యు.కె. పౌండ్స్, 100 - జాంబియా క్వాచాలు, 2000 - కాంగో ఫ్రాంకులు 90 - నేపాల్ రూపాయలు, 20 - శ్రీలంక రూపాయలు మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ హుండీల లెక్కింపులో డిప్యూటీ కార్యనిర్వహణాధికారిణి ఆర్.రమణమ్మ, పలు విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు తదితరులు పాల్గొన్నారు.

# అఖండ జ్ఞానమే ముక్తికి ఏకైక మార్గం

మనగళం, కర్నూలు సిటీ : సర్వం వాసుదేవమయం అనే అఖండ జ్ఞానమే ముక్తికి ఏకైక మార్గమని, భారతీయ ఇతిహాసాలు, పురాణాలు, వేదాలు, ఉపనిషత్తులన్నీ ఏకాత్మతా భావనను పెంచుతున్నాయని, ఆ భావననే దేశ ఐకమత్యానికి, పురోభివృద్ధికి కారణంగా నిలుస్తున్నదని ప్రముఖ ధార్మిక ప్రవచకులు, తి.తి.దే. వ్యాఖ్యాత డాక్టర్ దీవి హయగ్రీవాచార్యులు అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మాభిచార పరిషత్తు ఆధ్వర్యంలో పాణ్యం మండలం, తొగడ్చేడు గ్రామంలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానం నందు ఏర్పాటు చేసిన ధార్మిక కార్యక్రమాలలో భాగంగా వారు శ్రీమద్రామాయణంపై సుదీర్ఘ ప్రవచనం చేశారు. ఈ కార్యక్రమంలో హిందూధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, గ్రామ సర్పంచ్ చాకిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , కాచిరెడ్డి రామకృష్ణారెడ్డి, భజన గురువు వై. పి. బాలనాగిరెడ్డి, కాశిరెడ్డి రామాంజనేయ రెడ్డి, అర్చకులు అనంతరామయ్య, బాలసుబ్బారెడ్డి భజన బృందం, సి. తులసమ్మ, సి. విజయమ్మ, మంగలి లక్ష్మీదేవి, కె విజయమ్మ, ఇ. దేవమ్మ భక్తులు పాల్గొన్నారు.



# విజిబుల్ పోలీసింగ్ తో ప్రజల భద్రతకు భరోసా






మనగళం, కర్నూలు క్రైం : విజిబుల్ పోలీసింగ్ చేయాలని జిల్లా పోలీసులకు కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశించారు. ఈ మేరకు పోలీసులు రాత్రి వేళల్లో ప్రజల భద్రత , రక్షణలో అన్ని ముఖ్య కూడళ్లు, జనం రద్దీగా ఉండే ప్రదేశాలు, రహదారులపై సంచరిస్తూ పోలీసు పెట్రోలింగ్ చేస్తూ గస్తీ తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎటువంటి నేరాలు జరగకుండా ఏటీఎం కేంద్రాల వద్ద రాత్రి గస్తీని పటిష్ట చేశారు. పాత నేరస్తులు, పోలీసుల నుంచి తప్పించుకు తిరుగుతున్న నేరగాళ్లు ఉంటే అరెస్టు చేసేలా మొబైల్ సెక్యూరిటీ డివైజ్‌లతో వేలిముద్రలను సేకరిస్తున్నారు. పాత నేరస్థుల జాబితాతో పోల్చి చూస్తున్నారు. వారిని విచారిస్తున్నారు. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవింగులకు దూరంగా ఉండాలన్నారు. నేరాల కట్టడిపై నిఘా, రోడ్డు సేఫ్టీ నియమాలపై ప్రజల్లో అవగాహన, తదితర చర్యలు చేపట్టారు.


# కూటమి ప్రభుత్వము చేనేత కార్మికులపై 200 యూనిట్ల కరెంటును ఇప్పటికైనా అమలు చేయాలి

మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో చేనేత కార్మికులపై విద్యుత్ మోత భారం పడుతుందని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుగుడే మాధవస్వామి, జిల్లా కార్యదర్శి ఎస్ మహబూబ్ బాషా పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు ఆగస్టు ఏడో తారీఖు చేనేత దినోత్సవం సందర్భంగా సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేనేత కార్మికులకు నేటి నుండి 200 ఉచిత విద్యుత్తు అమలులోకి వస్తుందని చెప్పారు కానీ ఆ బిల్లు ఇప్పటివరకు రాలేదు చేనేత కార్మికులు ఆ బిల్లు కట్టలేక లబోదిబమంటున్నారు అదే విధంగా చేనేత కార్మికుల సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా అధ్యయన యాత్ర కొనసాగుతుంది అందులో భాగంగా మన కర్నూలు జిల్లాలో ఈ నెల 24 25 తారీకుల్లో పర్యటించనుంది చేనేత కార్మికుల సమస్యలపై వారితో మాట్లాడి వారి సమస్యల పట్ల అధ్యయన యాత్ర కొనసాగుతుందని వెల్లడించారు ఈ కార్యక్రమంలో గౌస్ విజయసాయి శ్రీరామ్ గోపి శ్రీనివాసులు సురేష తదితరులు పాల్గొన్నారు




# ఉల్లిని గ్రేడింగ్ చేసి మార్కెట్ కు తీసుకురావాలి






మనగళం, ఎమ్మిగనూరు: పక్వానికి వచ్చిన ఉల్లిని గ్రేడింగ్ చేసి మార్కెట్ కి తీసుకుని రావాలని ఇంచార్జి కలెక్టర్ డా.బి.నవ్య రైతులకు సూచించారు. గురువారం ఎమ్మిగనూరు మార్కెట్ యార్డ్ లో ఉల్లి క్రయ విక్రయాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన అనంతరం రైతులతో ఇంచార్జి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కర్నూలు మార్కెట్ యార్డ్ లో ఉల్లి స్టాక్ పాయింట్ ఎక్కువ ఉన్నందువలన రెండు రోజులు తాత్కాలికంగా ఎమ్మిగనూరు మార్కెట్ యార్డ్ లో ఉల్లి క్రయ విక్రయాల నిర్వహణ జరుగుతుందని తెలిపారు. ఇప్పటి వరకు ఎమ్మిగనూరు మార్కెట్ యార్డ్ కు 18 మంది రైతులు 1,500 క్వింటాల పైగా వరకు ఉల్లిని తీసుకువచ్చారన్నారు. రైతులు ఉల్లి పంట నాటిన 110 రోజుల తర్వాత పక్వానికి వచ్చిన తర్వాత కోత కోయాలని, తక్కువ రోజుల్లో పంట కోత కోయడం ద్వార పంట సరిగ్గా ఉండదని, గిట్టుబాటు ధర సమస్యలు వస్తాయని ఇంచార్జ్ కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం మార్కెట్ యార్డ్ లో ఉల్లి పంటను తీసుకుని వచ్చిన రైతులతో ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడారు. పంట సాగు, ఉత్పత్తి, అమ్మకాల వివరాల పై ఆరా తీశారు. అనంతరం ఉల్లి నాణ్యతను పరిశీలించారు. ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మాట్లాడుతూ పంటకాలం పూర్తయిన వాటినే కోత కోయాలన్నారు. పరిమితి చెందని వాటిని కోత చేయడం ద్వారా నష్టం వాటిల్లుతుందని రైతులకు సూచించారు. రైతులు తప్పనిసరిగా ఉల్లిని ఆరబెట్టి, గ్రేడింగ్ చేసి మార్కెట్ యార్డుకు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎమ్మిగనూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లయ్య, మార్కెట్ యార్డ్ ఆర్.జె.డి సి.రామాంజనేయులు, ఎమ్మిగనూరు తహసీల్దార్ శేషపాణి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

అన్య భాషా మాధ్యమం వద్దు
తెలుగు మాధ్యమమే ముద్దు

తెలుగు మాధ్యమాల దినోత్సవం ప్రతి సంవత్సరం సెప్టెంబరు 19న నిర్వహించబడుతుంది. తెలుగు మాధ్యమాలలో వాడుక భాషను విజయవంతంగా ప్రవేశపెట్టిన తాపీ ధర్మారావు గుర్తుగా ఆయన జన్మదినం రోజున ఈ దినోత్సవం జరుప బడుతుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న విజ్ఞానాన్ని తెలుసుకోవడం, తెలుసుకున్న జ్ఞానాన్ని అనుభవాన్ని సంస్కృతిని, సంప్రదాయాన్ని తర్వాతి తరాలకు అందించడానికి ఉపకరించే సాధనం మాతృభాష. గతానికి వర్తమానానికి భవిష్యత్తుకు వారధి కూడా మాతృభాషే. భాష అనేది చరిత్ర గమనానికి, సామాజిక పరిణామానికి మూలాధారం. మాతృభాష అనగా శిశువుకు తల్లి ఉగ్గుపాలతో నేర్పినటువంటి భాష. ఈ మాతృభాష ప్రతి శిశువుకు సహజంగా ఎలాంటి ప్రయత్నం అవసరం లేకుండానే వస్తుంది. మాతృభాష ద్వారా నేర్చుకున్న విద్య సులభంగా అవగత మవుతుంది. అంతేకాక విద్యార్థిలో ఉన్న సృజనాత్మక శక్తులను వెలికి తీస్తుంది. తద్వారా ఇతర భాషలు నేర్చుకోవడానికి మాతృ భాష ఎంతో సహాయకారిగా ఉంటుంది. ప్రాథమిక స్థాయిలో మాతృభాషా మాధ్యమం అనివార్యమైన అవసరమని భారత రాజ్యాంగం (అధికరణం 350 ఎ), కొఠారీ కమిషన్ చెప్పింది. 2010లో భారత ప్రభుత్వం తెచ్చిన విద్యాహక్కు చట్టం విభాగం 29(2)లో ఎలిమెంటరీ స్థాయిలో వీలైనంత వరకు మాతృభాషా మాధ్యమాన్నే అమలు చేయాలని నిర్దేశించింది. నూతన జాతీయ విద్యా విధానం (2020) కూడా ఐదవ తరగతి వరకు మాతృభాష లోనే బోధన జరగాలి అని చెబుతోంది. అంతర్జాతీయ సంస్థలన్నీ- యునెస్కో, వరల్డ్ బ్యాంక్, వరల్డ్ డిక్లరేషన్ ఆన్ ఎడ్యుకేషనల్ ఫరాల్ (ఎఫ్ఎఫ్ఏ) జనరల్ అసెంబ్లీ లాంటి సంస్థలన్నీ పిల్లలకు ప్రాథమిక విద్యని మాతృభాషలో నేర్చుకునే హక్కుందని నిర్ధారించాయి. ప్రాథమిక స్థాయి వరకు తెలుగు మాధ్యమం లోనే విద్యాబోధన చేసి 6వ తరగతి తరువాత ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టాలని, తెలుగు, ఆంగ్ల మాధ్యమాలు రెండింటినీ కొనసాగిస్తే ఎవరికి ఇష్టమైన మాధ్యమంలో వాళ్లు విద్యాభ్యాసం చేస్తారనేది అనేకమంది వాదన. వాస్తవానికి తెలుగు మాధ్యమాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నది తెలుగు జాతి. ప్రపంచంలో "మా తల్లి భాష మాకొద్దు, ఇతర భాషల ముద్దు" అని చెప్పగలిగే జాతి ఏదైనా ఉంది అంటే నిస్సిగ్గుగా అది తెలుగు జాతి మాత్రమే. "తెలుగుకు" పట్టిన ఈ "తెగులు" ఈనాటిది కాదు. కాలక్రమేణ, అవిభక్త ఆంధ్ర దేశం పూర్తిగా మారిపోయి ప్రస్తుతం ఆంగ్ల దేశంగా రూపుదిద్దుకుంటోంది. ఆంగ్ల మాధ్యమంలో చదివితే పిల్లలు గొప్పవారు కాగలరని, తెలుగు మాట్లాడితే చులకన అనే భావన వల్ల, ఆంగ్ల భాషకు ప్రాధాన్యత పెరిగి, తెలుగు భాష నిరంతర నిర్లక్ష్యానికి గురి అవుతున్నది. తెలుగు భాషను నికోలే కొంటి "ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్" అని 1402 లోనే ప్రశంసించారు. పరభాష ద్వారా ప్రాథమిక తరగతుల విద్యార్థులకు పాఠాలు చెప్పే విధానం పూర్తిగా అశాస్త్రీయమని, కాలహరణ హేతువని, బావి పౌరులను బానిసలుగా చేస్తుందని విద్యా వేత్తలు అభిప్రాయ పడుతున్నారు. పిల్లల సొంత ఆలోచనలను పెంపొందించడానికి, వారి సాంస్కృతిక బానిసత్వానికి మార్గం ఏర్పడుతుందని, విజ్ఞానానికి - విద్యార్థులకు మధ్య ఒక అడ్డుగోడలా సృష్టిస్తుందని, తమ చుట్టూ ఉన్న జీవిత విలువలను తెలియని విద్యార్థులను, విషయ పరిజ్ఞానం లోతుగా తెలీని, ఉపాధ్యాయులు చెప్పింది చెప్పినట్లు, నోట్సు కాపీ చేస్తూ, కంఠస్తం చేసే యంత్రాలుగా మారుస్తుందని విద్యాధికుల, మానసిక శాస్త్ర వేత్తల భావన. తనకు అర్థం కాని, సాధికారికత ఏమాత్రం చేకూర్చని భాషకు సంబంధించిన విషయాలను, బట్టి పట్టి తమ తల్లిదండ్రులను మురిపింప చేస్తూ, తమను తాము, తమ పోషకులను, మోసం చేసుకోవడం అవుతుందని విజ్ఞులు, ప్రాజ్ఞులు ఎంత మొత్తుకున్నా, అర్థం చేసుకునే వారు భూతద్దానికీ అగుపించడం లేదంటే అతిశయోక్తి లేదు...మొగల్ చక్రవర్తి ఔరంగజేబు అరబ్బీ భాషలో తనకు పాఠాలు బోధించి, తన బాల్యం అంతా వృధా పరిచారని, తన గురువుకు రాజ్య బహిష్కరణ లాంటి తీవ్ర శిక్ష విధించిన విషయం చరిత్ర చెప్తుంది. ఔరంగజేబు తన గురువుకు రాసిన నాటి చారిత్రాత్మక ఉత్తరాన్ని 1910లో కొమర్రాజు లక్ష్మణరావు తెలుగులోకి అనుమతించడమే కాక, తన కాలం నాటి ఆంగ్ల మాధ్యమం చదువుల వల్ల భవిష్యత్ తరాలు ఔరంగజేబు లాగా మనలను తప్పు పడతా యని హెచ్చరించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో, కేజీ నుండి పూర్తిగా ఆంగ్ల మాధ్యమం పెడదామన్న మాజీ సీఎం జగన్ ప్రభుత్వ నిర్ణయాన్ని, హై కోర్టు నిర్ద్వందంగా త్రోసి పుచ్చింది. ఇదైనా పాలకులకు గుణపాఠం కావాలి. ప్రైవేటు పాఠశాలలో తెలుగు మాధ్యమంలో, ప్రాథమిక విద్య దాదాపు కనుమరుగయింది. తెలుగు భాషకు.. తెలుగు తనానికి చోటు లేకుండా పోతున్నది. ఈ తరం విద్యార్థులకు తెలుగు ప్రాచీన వైభవం, సంస్కృతి సంప్రదాయాల పట్ల కనీస అవగాహన లేకుండా పోతున్నది. దేశ భాషలందు "తెలుగు లెస్స" అన్న నానుడి దేశ భాష లందు "తెలుగు లెస్" అనే దురవస్థకు రాబోతోంది. తెలుగు రాష్ట్రాలలో తెలుగును నిర్లక్ష్యం చేస్తుంటే.... దేశ ప్రధాని నరేంద్ర మోడీ, గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉంటూ, అహమ్మదాబాద్, సూరత్ లాంటి పట్టణాలలో, తెలుగు వారికోసం తెలుగు మాధ్యమ బడులు నడిపారు. ఇప్పటికీ అవి నడుస్తూనే ఉన్నాయి. అంతే కాదు, 2017లో కేంద్ర ప్రభుత్వ బళ్ళలో కూడా తెలుగు తప్పని సరి అని ప్రధాని అన్నారు కూడా. భారత తాజా మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, "మాతృ భాష కళ్ళ వంటిది, పరాయి భాష కళ్ళద్దాల వంటిది, కళ్లు లేకుండా, అద్దాలు పెట్టుకోవడం వల్ల ఉపయోగం శూన్యం". అన్న మాటలను మననం చేసుకోవాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

## క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించండి..మంత్రి బీసీ



మన గళం అవుకు : నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గం అవుకు మండలంలోని చెర్లోపల్లె గ్రామ సమీపాన గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆయా శాఖ అధికారులను రాష్ట్ర రోడ్డు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశించారు. రోడ్డు ప్రమాదంలో ఒక చనిపోవడం తనను తీవ్రంగా కలిచి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. మెరుగైన వైద్యం కోసం క్షతగాత్రులను అవసరమైతే నంద్యాల, కర్నూలుకు తరలించవలసిందిగా మంత్రి ఆదేశించారు.

## లైన్ మెన్ కుటుంబానికి అండగా ఉంటా.. కాటసాని



మన గళం అవుకు : అవుకు మండలంలోని గుండ్లసింగవరం గ్రామంలో లైన్ మెన్ నరసింహులు కుటుంబానికి అండగా ఉంటానని బనగానపల్లె మాజీ శాసనసభ్యుడు కాటసాని రామిరెడ్డి గురువారం అన్నారు. గుండ్ల సింగవరం గ్రామానికి చెందిన నరసింహులు అనారోగ్యంతో మృతిచెందడం జరిగింది. విషయం తెలుసుకున్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి , నియోజకవర్గం వైఎస్ఆర్ పార్టీ నాయకులు ప్రసాద్ రెడ్డి, అవుకు మండల వైఎస్ఆర్ పార్టీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి మృతదేహానికి నివాళులర్పించారు. మృతుడి కుటుంబాన్ని ఓదార్చి, భరోసా వుంటానని హామీ ఇవ్వడం జరిగింది.

## ఆటో బి బోలెరో డీ ఒకరు మృతి!





మన గళం అవుకు : నంద్యాల జిల్లా అవుకు మండలంలోని చెర్లోపల్లి గ్రామంలో గురువారం ఉదయం గ్రామ శివారుల వద్ద అవుకు నుంచి తాడిపత్రి వెళ్తున్న బొలెరో వాహనం తాడిపత్రి నుంచి అవుకువైపుగా వస్తున్నా ఆటో ఢీకొని రాముడు(60)మృతి చెందడం జరిగింది.ఆటోలో ఆరుగురు ప్రయాణిస్తున్నట్లు సమాచారం. ఐదుగురికి తీవ్రగాయాలు అయినట్లు స్థానికులు వెల్లడించారు. గాయపడి క్షతగాత్రులను స్థానికులు అవుకు ప్రభుత్వ వైద్యశాలకు తరలించడం జరిగింది.పోలీసు లు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## పెట్రోలియం రిజర్వుల్లోకి ఎంఇఐఎల్ ప్రవేశం

మన గళం: మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎంఇఐఎల్) కొత్తగా వ్యూహాత్మక పెట్రోలియం రిజర్వు (ఎస్‌పిఆర్)లోకి ప్రవేశించింది. ప్రయివేటు రంగంలోని ఓ కంపెనీ ఈ రంగంలో ప్రవేశించడం, భారీగా పెట్టుబడులు పెట్టడం ఇదే తొలిసారి అని తెలుస్తోంది. కర్నాటకలోని పాదుర్‌లో రూ.5,700 కోట్ల వ్యయంతో ఎస్‌పిఆర్ యూనిట్‌ను నిర్మించనున్నట్లు వెల్లడించింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా 2.5 మిలియన్ మెట్రిక్ టన్నుల ఎస్‌పిఆర్‌ను నిర్మించాలని నిర్దేశించుకుంది. ఇది భారతదేశం అత్యవసర ముడి చమురు నిల్వలకు గణనీయంగా దోహదపడుతుందని ఆ వర్గాలు భావిస్తున్నాయి. దేశంలో ప్రస్తుతం విశాఖపట్నం, మంగళూరు, పడూర్‌లో ఎస్‌పిఆర్‌లు ఉన్నాయి. వీటిల్లోని నిల్వలు ప్రస్తుతం దేశ అవసరాలను 8-9 రోజుల డిమాండ్‌ను తీర్చగలవు. ఎంఇఐఎల్ యూనిట్ అందుబాటులోకి వస్తే ఇది మరింత పెరగనుంది. ప్రపంచ సరఫరా అంతరాయాలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు లేదా ఊహించని డిమాండ్ పెరిగినా దేశ ఇంధన బఫర్‌కు తోడ్పడనుంది. ఈ రిజర్వ్‌ను నిర్మించడానికి ఎంఇఐఎల్‌కు ఐదేండ్లు సమయం పడుతుంది.

## పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

మన గళండోన్ మండలంలోనిఉడుములపాడు గ్రామంలో పశువులకు నాలుగు నెలలు పైబడిన దూడలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ %=%. నాగరాజు సహాయ సంచాలకులు డోన్ మరియు నవ్య %ూనాూ%, భరత్ %ూనాూ% మరియు సిబ్బంది పాల్గొన్నారు. డాక్టర్ .%=%. నాగరాజు మాట్లాడుతూ వచ్చే నెల 15.10.2025వ తేదీ వరకు జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం క్రింద పశువులకు ఉచితంగా గాలికుంటు నివారణ టీకాలు వేసే కార్యక్రమం జరుగుతుందని తెలిపారు, కాబట్టి రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పెయ్య దూడల ఉత్పతి పథకం కింద లింగ నిర్ధారణ వీర్యం 150 రూపాయలకే అందిచటం జరుగుతుంది. దీని వాళ్ళ 95% అడ దూడలు పుడతాయీ అని తెలిపారు, కాబట్టి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

గాలికుంటు వ్యాధిలక్షణాలు:

1. తీవ్రమైన జ్వరం మరియు నీరసము
2. నోటి నుండి తీగల మాదిరిగా చొంగ కారడం,
3. నోరు మరియు గిట్టల మధ్య పుండ్లు ఏర్పడుట, కొద్దిపాటి ఎండకు కూడా రుప్పడం
5. చూడి పశువులు ఇసుకపోవడం,
6.పాల ఉత్పత్తి మరియు పని సామర్థ్యం గమనియంగా తగ్గిపోవుట, రైతులకు ఆర్థిక నష్టము,
7. పాలు త్రాగే దూడలలో మరణాలు సంభవించుట,
8.వైద్యం నిర్లక్ష్యం చేస్తే పశువులు చనిపోవడం జరుగుతుంది

పశువులో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల వలన లాభాలు:

1. వ్యాధి సోకిన పాడి పశువుల్లో తగ్గే పాల ఉత్పత్తి శాశ్వతంగా నివారించవచ్చు.
2. వ్యాధి సోకిన మగ పశువుల్లో తగ్గే పని సామర్థ్యాన్ని పూర్తిగా అరికట్టవచ్చు.



3. దూడల్లో మరణాలు తగ్గించి ఆరోగ్యంగా ఎదగడానికి ఉపయోగపడుతుంది.

గమనిక: నాలుగు నెలలు దాటిన ప్రతి పశువుకు తప్పనిసరిగా టీకా వేయించాలి. గాలికుంటు టీకా చేపిద్దాం పశువుల ఆరోగ్యాన్ని కాపాడుదాం లింగ నిర్ధారిత పెయ్య దూడలు పుట్టే సూదులను వినియోగించుకోండి

4. డాక్టర్ %=%. నాగరాజు మాట్లాడుతూ పెయ్య దూడల ఉత్పతి పథకం కింద లింగ నిర్ధారణ వీర్యం ఇంతకు ముందు 500 రూపాయలు ఉండేది, ఇపుడు 150 రూపాయలకే అందిచటం జరుగుతుంది. దీని వాళ్ళ 95% అడ దూడలు పుడతాయీ అని తెలిపారు, కాబట్టి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## సంస్మరణ సభను జయప్రదం చేయండి

మన గళండోన్ నియోజకవర్గ శాసనసభ్యులు, మాజీ కేంద్ర మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి74వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈరోజు గురువారం డోన్ పట్టణంలోని తారకరామ నగర్ భారత్ పెట్రోల్ బంక్ పక్కన ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా యువ నాయకులు గౌరవనీయులు శ్రీ కోట్ల రాఘవేంద్ర రెడ్డి కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గౌరవనీయులుశ్రీ కోట్ల జయ ప్రకాష్ రెడ్డి ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉండి ప్రజల సేవలో అశేష విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.మరియు ఏరియాప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ఉచిత మెడికల్ క్యాంప్ మరియు రక్తదాన శిబిరం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి యువ నాయకులు కోట్ల రాఘవేంద్ర రెడ్డి హాజరై , రక్తదాతలను అభినందించారు.తిరుపతిలోని గోల్డెన్ పెరల్ ఇన్ హోటల్‌లో డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి 74వ జన్మదిన వేడుకల్లో



పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ,మబ్బు దేవనారాయణ రెడ్డి మరియు అభిమానులు పాల్గొన్నారు.

## భూ సేకరణ పెండింగ్ అంశాలను పరిష్కరించండి

– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



మనగళం, నంద్యాల: నంద్యాల జిల్లాలో వివిధ పరిశ్రమలు, విద్యాసంస్థలు, సంక్షేమ వసతి గృహాల ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం తన ఛాంబర్‌లో జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ తో కలిసి రెవెన్యూ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి, పారిశ్రామిక ప్రగతి, సామాజిక మౌలిక సదుపాయాల విస్తరణలో భూసేకరణ ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. భూసేకరణ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్షేత్రస్థాయిలో రైతులు, అసైన్‌దారులతో సమన్వయం చేసుకొని స్పష్టమైన నివేదికలు పంపాలని సూచించారు. ఇప్పటి వరకు జిల్లాలో కుసుం ప్రాజెక్టు కోసం మిడ్తూరులో 162 ఎకరాలు, కంప్రెష్డ్ బయోగ్యాస్ ప్రాజెక్టుల కోసం రుద్రవరం, చాగలమర్రి, ఆళ్లగడ్డ ప్రాంతాల్లో కలిపి 315 ఎకరాలు కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ కోసం డోన్, బేతంచర్లలో 2,860 ఎకరాలు, ఎంఎస్ఎంఈ ప్రాజెక్టు కోసం సుగాలిమెట్టలో 49 ఎకరాలను కేటాయించినట్లు తెలిపారు. జిల్లాలో భూసేకరణకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అంశాలను త్వరితగతిన పరిష్కరించి, పెట్టుబడులు, పరిశ్రమలు సజావుగా సాగేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను సూచించారు. పరిశ్రమలతో పాటు విద్యా, సంక్షేమ రంగాలు ముందుకు సాగాలంటే సమయపాలనతో, సమన్వయంతో అధికారులు పనిచేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్, నంద్యాల, డోన్, ఆత్మకూరు ఆర్డీఓలు విశ్వనాథ్, నరసింహులు, నాగజ్యోతి, సంబంధిత మండల తహసీల్దారులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుపం రెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని



మనగళం, గడివేముల : మండల పరిధిలోని కోరటమద్ది గ్రామ సర్పంచ్ నాగేశ్వర రెడ్డి తండ్రి తిరుపం రెడ్డి అనారోగ్యం కారణంగా చికిత్స పోతున్న విషయం తెలుసుకున్న పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పరామర్శించారు. తిరుపం రెడ్డి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఆరోగ్య పరస్థితిని తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణ రెడ్డి,భాస్కర్ రెడ్డి, రఘుమాధవ రెడ్డి, పాణ్యం మాజీ జెడ్పీటీసీ సూర్య నారాయణ రెడ్డి, కరిమిద్దెల పుల్లయ్య, దుర్వేసిరమేష్, గడిగరేవుల ప్రసాద్, గోపాల్, సుబ్బారెడ్డి, పెసరవాయి శ్రీకాంత్ రెడ్డి, రామ్, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## భారత్ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం



నంద్యాల జిల్లా శ్రీశైలం మన ప్రియతమా నేత భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు అభిరుచి మధు అధ్యక్షణ నంద్యాల జిల్లా కేంద్రం లో రక్త దాన శిభిరం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమం లో శ్రీశైలం మండలం నుండి బీజేపీ కార్యకర్తలు సాయి రాజ్ , ఆధ్వర్యంలో కొంతమంది రక్తదానం చేసారు, దాస్ శివారెడ్డి కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు...

## ప్రధానమంత్రి ఆవాస్ యోజన బ్రోచర్ ఆవిష్కరణ

మనగళం, నంద్యాల: భారత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ 2.0 అంగీకార్ %-% 2025 బ్రోచర్‌ను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆవిష్కరించారు. గురువారం తన చాంబర్ లో మున్సిపల్ కమిషనర్ శేషన్న, హౌసింగ్ పీడీ శ్రీహరి గోపాల్ తో కలిసి బ్రోచర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఇల్లు లేని ప్రతి అర్హత గల కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడం ఈ పథకం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. స్థానిక ఆధార్, రేషన్ కార్డు కలిగి, ఎన్ఎంబీ పోర్టల్‌లో అర్హులుగా గుర్తింపు పొందిన వారికి పీఎంవై(యు)-ఎన్టీఆర్ నగర్ పథకం వర్తిస్తుందని తెలిపారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం రూ. 1.5 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయలు కలిపి 2.5 లక్షల రూపాయల సబ్సిడీ అందిస్తున్నాయని కలెక్టర్ చెప్పారు. దేశంలో అర్హులైన ఏ ఒక్కరూ ఇల్లు లేకుండా ఉండకూడదన్న సంకల్పంతో అంగీకార్ ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. సెప్టెంబర్ 4న ఢిల్లీలో జాతీయ స్థాయిలో ఈ కార్యక్రమం ప్రారంభమైందని, పీఎంవై(యు)2.0 ప్రారంభించి సంవత్సరం పూర్తయిన సందర్భంలో సెప్టెంబర్%-%అక్టోబర్ నెలలను "హౌసింగ్ నెలలు"గా నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. అంగీకార్ %-% 2025 ప్రచారంలో భాగంగా ఇల్లు లేని పేదలను గుర్తించి గృహ యజమానులుగా చేయడం, బ్యాంక్ లోన్ సౌకర్యం కల్పించడం, రిజిస్ట్రేషన్



చేయించడం, పీఎం సూర్యఘర్ మఫ్ట్ బిజిలీ యోజనలో లబ్ధిదారులను ప్రోత్సహించడం, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించడం ప్రధాన అంశాలుగా కొనసాగనున్నాయని కలెక్టర్ వివరించారు.

## గోరుకలు రిజర్వాయర్ రక్షణ పనులు నాణ్యతగా చేపట్టండి

– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

మనగళం, నంద్యాల: పాణ్యం నుండి గోరుకల్ రిజర్వాయర్ వరకు 6.29 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన రహదారి పనులను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గురువారం సాయంత్రం పరిశీలించారు. కొండజుటూరు, గోరుకల్ , ఎస్ కొట్టాల, దుర్వేసి గ్రామాలను కలుపుతూ 13.125 కి.మీ. పొడవున 6.29 కోట్ల రూపాయల వ్యయంతో పూర్తయిన రహదారి పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ రహదారి నిర్మాణం వల్ల 4 గ్రామాలకు సులభ రవాణా సౌకర్యం, వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు సంబంధించి రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. రహదారి పనులు నాణ్యత ప్రమాణాలకు లోబడి, సమయానికి పూర్తయ్యేలా అధికారులు కృషి చేసారన్నారు. అనంతరం గోరుకల్లు రిజర్వాయర్ బండ్ పై చేపట్టిన రక్షణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ పనులకు 2.5 కోట్ల రూపాయల నిధులు డీఎంఎఫ్ ద్వారా మంజూరయ్యాయని, అందులో ఇప్పటివరకు 60 లక్షల రూపాయల విలువైన పనులు పూర్తయ్యాయని ఎస్ఆర్బీసీ ఎస్ఈ శుభకుమార్ కలెక్టర్ కు నివేదించారు. రిజర్వాయర్ బండ్ పై రక్షణ పనులు పూర్తయితే నీటి నిల్వ సామర్థ్యం పెరిగి, సాగు అవసరాలు తీర్చడంతో పాటు స్థానికులకు తాగునీటి సౌకర్యం చేకూరుతుందని కలెక్టర్ అన్నారు. ప్రజలకు మౌలిక



సదుపాయాలు, సాగు నీరు, రవాణా సౌకర్యాలు కల్పించడమే ఈ పనుల ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ స్పష్టం చేశారు. పనుల అమలులో ఎటువంటి జాప్యం చోటుచేసుకోకుండా త్వరితి గతిన పూర్తి చేసి ప్రజలకు ఉపయోగకరంగా మార్చాలని కలెక్టర్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.

## మహిళల ఆరోగ్య సంరక్షణ కోసమే స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ కార్యక్రమం





మన గళండోన్ మహిళల ఆరోగ్య సంరక్షణ కోసమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టిందని చిన్న మల్కాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చెన్నకేశవులు అన్నారు. స్థానిక చిన్న మల్కాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉంటుందని, ఆరోగ్య విషయంలో ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని , ప్రజా ఆరోగ్యానికి ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయి అన్నారు. అన్ని ప్రభుత్వ వైద్యశాలలో 15 రోజులపాటు మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. తల్లి బిడ్డ ఆరోగ్య రక్షణ కోసం కార్డుల జారీ ,గర్భిణీ స్త్రీల సంరక్షణతో పాటు పిల్లలకు టీకాలు వేయడం రక్తహీనత పౌష్టికాహారం పై అవగాహన ,హైబీపీ, షుగర్ ఓరల్ క్యాన్సర్ బ్రెస్ట్ క్యాన్సర్, సర్వేకల్ క్యాన్సర్, టిబి తదితర అన్ని రకాల వైద్య పరీక్షలు అన్ని విభాగాల డాక్టర్లు ఈ శిబిరాల్లో వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గైనకాలజిస్ట్ హిమకీర్తి, జలదుర్గం వైద్యాధికారి హరిత, ఎం పి హెచ్ ఓ వేణుగోపాల్ రెడ్డి, సూపర్వైజర్ చెన్నయ్య,పద్మావతి హెల్త్ అసిస్టెంట్ ఆనందరావు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కోడుమూరు పట్టణంలో ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమం పై అవగాహన







మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో స్వచ్ఛ భారత్ తీర్చిదిద్దడంలో భాగంగా చెత్త సేకరణ పై ఎంపీడీవో ఏ.సీ. రాముడు ప్రత్యేక దృష్టి సారించారు. మండలాన్ని చెత్త రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు పరిశుభ్రతను పాటించాలని అన్నారు. గురువారం ఉదయం 9 గంటలకు కోడుమూరు మేజర్ గ్రామపంచాయతీ నందు కొండపేట వీధులలో ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమం పై అవగాహన కల్పిస్తూ ఐవీఆర్ఎస్ కాల్స్ ఏ విధంగా అటెండ్ అవ్వాలి అదేవిధంగా ఇంటిలో ఉత్పత్తి అయ్యేటువంటి చెత్తను వేర్వేరు డబ్బాలలో అనగా తడి చెత్తను పచ్చ రంగు డబ్బాలో, పొడి చెత్తను నీలపు రంగు డబ్బాలో ఇవ్వవలసిందిగా గ్రామ ప్రజలను కోరారు. పచ్చ డబ్బా, నీలం డబ్బాలు కూడా గ్రామ పంచాయతీలో ప్రజలకు పంపిణీ చేస్తున్నారని, ఎవరైతే ఇంతవరకు తీసుకోలేదో వారందరూ తీసుకోవాలని, తీసుకునేటప్పుడు పన్ను రసీదు చూపిస్తే గ్రామపంచాయతీ పరిధిలో వారు డబ్బాలు ఇస్తారని, చెత్తపై అవగాహన కల్పిస్తూ పారిశుద్ధ్య సిబ్బందికి కూడా తగు సూచనలు ఇస్తూ గ్రామంలో పర్యవేక్షించారు. తడి చెత్తతో కంపోస్టు ఎరువు తయారు చేసి మొక్కలకు ఉపయోగించవచ్చని, పొడి చెత్తను రీసైక్లింగ్ ప్రక్రియ ద్వారా ఉపయోగించుకోవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తోందని ఈ సందర్భంగా వెల్లడించారు ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# ప్యాపిలి మండల విద్యాధికారి వెంకటేష్ నాయక్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థి జేఏసీ డోన్ డిప్యూటీ డిఇఓ సిసి కి వినతి



మన గళంప్యాపిలి మండలంలో ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఈనెల 6 /9 /2025 తేదీన ఎటువంటి జిల్లా విద్యాధికారి ఉత్తరువు లేకుండా సుమారు 30 నుండి 40 మంది ఉపాధ్యాయులు పాఠశాలలకు హాజరై పాఠశాలకి డుమ్మా కొట్టి సన్మాన కార్యక్రమంలో ప్యాపిలి మండల విద్యాధికారి ప్రభుత్వ పాఠశాల సమయాన్ని అతిక్రామీంచి తన వ్యక్తిగతంగా అనుమతులు ఇచ్చిన విద్యాధికారి వెంకటేష్ నాయక్ ఇప్పటికే మండలంలో దాదాపు 86 కి పైగా ఉపాధ్యాయుల కొరత ఉన్నప్పటికీ ఆ మండలంలో ఉపాధ్యాయులు కొంతమంది పాఠశాలకు ఎప్పుడు వస్తారో ఎప్పుడు పోతారు కూడా తెలియని పరిస్థితి నెలకొంది వీటిని సమర్థిస్తున్నటువంటి ఎంఈఓలు కూడా ఇంత నిర్లక్ష్యం చేయడం చాలా దారుణమైన విషయం వేలకు వేల రూపాయలు జీతాలు తీసుకుంటూ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయులే ఇలా క్రమం తప్పి వ్యవహరించడం చాలా సిగ్గుచేటు అని ఈ సందర్భంగా వారు అన్నారు మరో పక్క విద్యార్థి సంఘాలను కించపరుస్తూ మాట్లాడి రాజకీయ నాయకులను మించి విమర్శించడం చాలా దారుణం ఈ రాజకీయ విమర్శలకు దిగిన పై తెలిపిన రాష్ట్ర నాయకులు ప్రధానోపాధ్యాయులు సాంబశివుడిపై విచారణ చేసి వారిని విధుల నుంచి తొలగించాలని మేం డిమాండ్ చేస్తున్నాం ఎందుకంటే ఉపాధ్యాయ వృత్తి వాళ్ళ రాజకీయానికి అడ్డుగా ఉన్నట్టు ఉంది వాటిని తొలగించాలంటే ఉపాధ్యాయ వృత్తికి రాజీనామా చేసి ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి ఈ విధమైన సంభాషణ కొనసాగిస్తే బాగుంటుందని ఈ సందర్భంగా విద్యార్థి జేఏసీ నాయకులు తెలియజేశారు బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తకోట విజయభాస్కర్, మెట్టుపల్లి శివశంకర్, రాసిపోగుల రవిశేఖర్, శివన్న, జయరాం, జేఏసీ రంగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థి ఐక్యవేదిక సాయి విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.ం

# రిజిస్ట్రేషన్ 2.0 విధానం రద్దు చేయాలని దస్తావేజు లేఖరులు డిమాండ్



మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణము నందు రిజిస్ట్రేషన్ శాఖలో కార్డు ప్రైమ్ 2.0 నూతన సాఫ్ట్వేర్ అమల్లోకి రావడంతో ప్రజలకు దస్తావేజు లేఖరులకు నష్టం జరుగుతోందని దస్తావేజు లేఖరులు ఆందోళన వ్యక్తం చేశారు అని కోరుతూ నిరసన తెలిపారు ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో రైటర్ల మనుగడ ప్రశ్నార్థకమవుతుందని వారు గురువారం సబ్ రిజిస్టర్ ఆఫీసులో సబ్ రిజిస్టర్ తేజస్వినికు వినతిపత్రం అందజేశారు ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు ఆందోళన కొనసాగిస్తామని తెలిపారు ఇందులో భాగంగా మ్యుటేషన్ సిస్టం చాలా మంచిదే కానీ డిపార్ట్మెంట్లో సమస్యల లోపం వల్ల చాలా ఇబ్బందులు వస్తున్నాయి పిడిఈ విధానానికి మేము వ్యతిరేకం కాదని అందరి లోపాలు సరిదిద్దాలని కోరుతున్నామని తెలిపారు ప్రజలందరికీ అవగాహన కల్పించేందుకుగాను కర్నూలు జిల్లా వాప్తంగా వరుసగా రెండు రోజులు ఆందోళన చేయుచున్నామని దీనికి ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా వారు వెల్లడించారు ఈ కార్యక్రమంలో స్థానిక దస్తావేజు లేఖరులు రాజశేఖర్ నాగరాజు సోమశేఖరు జీకే వి నరసింహారావు భజన హల్ వేణుగోపాల్ అఖిల్ శ్రీరాములు అబ్దుల్లా తిప్పస్వామి సురేష్ షఫీ సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి 74వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన టిడిపి నాయకులు









మన గళండోన్ నియోజకవర్గ శాసనసభ్యులు, మాజీ కేంద్ర మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి74వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈరోజు గురువారం డోన్ పట్టణంలోని తారకరామ నగర్ భారత్ పెట్రోల్ బంక్ పక్కన ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా యువ నాయకులు గౌరవనీయులు శ్రీ కోట్ల రాఘవేంద్ర రెడ్డి కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గౌరవనీయులుశ్రీ కోట్ల జయ ప్రకాష్ రెడ్డి ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉండి ప్రజల సేవలో అశేష విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.మరియు ఏరియాప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ఉచిత మెడికల్ క్యాంప్ మరియు రక్తదాన శిబిరం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి యువ నాయకులు కోట్ల రాఘవేంద్ర రెడ్డి హాజరై , రక్తదాతలను అభినందించారు.తిరుపతిలోని గోల్డెన్ పెరల్ ఇన్ హొటల్లో డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి 74వ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ,మబ్బు దేవనారాయణ రెడ్డి మరియు అభిమానులు పాల్గొన్నారు.

# 'బీమా సుగమ్' పోర్టల్‌ను ప్రారంభించిన ఐఆర్‌డీఏఐ

మన గళం : దేశీయ బీమా నియంత్రణ సంస్థ ఐఆర్‌డీఏఐ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'బీమా సుగమ్' పోర్టల్‌ను ప్రారంభించినట్టు బుధవారం అధికారికంగా ప్రకటించింది. ప్రస్తుతానికి ఇది పూర్తిగా అందుబాటులోకి రానప్పటికీ, ఈ సంవత్సరం డిసెంబర్‌లో ప్లాట్‌ఫామ్ మొదటి దశ లైవ్‌లోకి వస్తుందని సమాచారం. ఈ పోర్టల్ అందుబాటులోకి వస్తే అన్ని రకాల బీమా పాలసీలు ఒకే ప్లాట్‌ఫామ్‌లో లభిస్తాయి. వివిధ బీమా కంపెనీలు అందించే అన్ని పాలసీలను ఒక దగ్గరే చెక్ చేసుకుని, ఏది సరసమైన ధరకు లభిస్తుందో దాన్ని ఎంచుకునే వీలుంటుంది. ఈ ప్లాట్‌ఫామ్‌లో లభించే ఫీచర్లను దశల వారీగా అందుబాటులోకి తీసుకురానున్నారు. రానున్న రోజుల్లో ఐఆర్‌డీఏఐ బోర్డు ఆమోదించిన దానికి అనుగుణంగా ఇన్సూరెన్స్ కంపెనీలు, ఇతర భాగస్వామ్య సమ్షులు బీమా సుగమ్‌లో పాలసీలను అందుబాటులోకి తీసుకురానున్నాయి. ముఖ్యంగా ఈ ప్లాట్‌ఫామ్‌లో కస్టమర్లు, ఇన్సూరెన్స్ కంపెనీలు, ఇన్సూరెన్స్ ఏజెంట్లు, మధ్యవర్తులు అందరికీ అవసరమైన అన్ని రకాల బీమా సేవలు లభిస్తాయి. జనరల్ ఇన్సూరెన్స్ కౌన్సిల్, లైఫ్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నడిచే ఈ పోర్టల్ బీమా రంగంలో పారదర్శకత, సమగ్రతను పెంచేందుకు ఉపయోగపడుతుంది. ఈ ప్లాట్‌ఫామ్ నుంచి పాలసీ కావాలనుకునే వారు సులభంగా కొనుగోలు చేయవచ్చు. అంతేకాకుండా పాలసీ రెన్యూవల్, క్లెయిమ్ సెటిల్‌మెంట్ వంటి పనులను సులభంగా పూర్తి చేయవచు.

# తక్షణ అవసరాలకు 'యూపీఐ క్రెడిట్ లైన్' సదుపాయం ప్రారంభించిన పేటీఎం




మన గళం : ప్రముఖ ఫిన్‌టెక్ కంపెనీ పేటీఎం తన కస్టమర్లకు ప్రత్యేక యూపీఐ క్రెడిట్ లైన్ సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చింది. సూర్యోదయ స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకుతో భాగస్వామ్యం ద్వారా 'పేటీఎం పోస్ట్‌పెయిడ్'ను ప్రారంభించింది. దీని ద్వారా వినియోగదారులు ఏదైనా అవసరానికి తక్షణ చెల్లింపులు చేయవచ్చు. 'ఇప్పుడు ఖర్చు చేయండి, వచ్చే నెలలో చెల్లించండి' అనే ట్యాగ్‌లైన్‌తో పేటీఎం పోస్ట్‌పెయిడ్ ఉపయోగించి వినియోగదారులు 30 రోజుల వరకు వడ్డీ లేని క్రెడిట్‌ను పొందవచ్చు. ఇది రోజువారీ ఖర్చులకు ఉపయోగపడుతుంది. వినియోగదారులు కేవైసీ పూర్తి చేసి, వారి యూపీఐ ఖాతాను సూర్యోదయ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌తో లింక్ చేసి, యూపీఐ పిన్‌ను సెటప్ చేయడం ద్వారా పేటీఎం యాప్ నుంచి నేరుగా పేటీఎం పోస్ట్‌పెయిడ్‌ను యాక్టివేట్ చేసుకోవచ్చు. ఈ డిజిటల్ క్రెడిట్ లైన్ రూ. 60,000 వరకు ప్రీ-అప్రూవ్డ్ క్రెడిట్ పొందుతారు. దీనికి నెలరోజుల పరిమితి ఉంటుంది. ఈ రుణాన్ని షాపింగ్, బిల్లుల చెల్లింపులు, రీఛార్జ్‌లు, బుకింగ్‌లు వంటి వివిధ ప్రయోజనాల కోసం ఉపయోగించవచ్చు. వినియోగదారులకు 30 రోజుల వడ్డీ లేకుండా వాడుకుని, తిరిగి చెల్లించే సదుపాయం ఉంటుంది. ఖర్చు చేసిన మొత్తానికి మాత్రమే నామమాత్రపు ఛార్జీలు వర్తిస్తాయి. అయితే, ఈ క్రెడిట్ సదుపాయాన్ని ఉపయోగించి పర్సన్ టూ పర్సన్(పీ2పీ) లావాదేవీలు చేసే అవకాశం ఉండదు.

# 2040 నాటికి ఏఐ ద్వారా 40 శాతానికి ప్రపంచ వాణిజ్యం



మన గళం : 2040 నాటికి కృత్రిమ మేధస్సు (ఏఐ) కారణంగా దేశాల మధ్య వాణిజ్య విలువ దాదాపు 40 శాతం పెరుగుతుందని ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ) తెలిపింది. ఉత్పాదకత పెరుగుదల, తక్కువ వాణిజ్య ఖర్చుల ద్వారా ఇది పెరిగేందుకు దోహదపడుతుందని బుధవారం విడుదల చేసిన ప్రపంచ వాణిజ్య నివేదిక-2025 ఎడిషన్‌లో పేర్కొంది. అయితే, ఏఐ, వాణిజ్యం రెండూ వృద్ధికి దోహదపడాలంటే, డిజిటల్ అంతరాన్ని తగ్గించడానికి, శ్రామిక శక్తి నైపుణ్యాలలో పెట్టుబడులకు, సానుకూల పెట్టుబడుల వాతావరణం కొనసాగే విధానాలు అమలులో ఉండాలి అని నివేదిక అభిప్రాయపడింది. వాణిజ్య ఖర్చులను తగ్గించడానికి, ఉత్పాదకతను పెంచేందుకు ఏఐకి అపారమైన సామర్థ్యం ఉంది. అయితే, ఏఐ సాంకేతికతలకున్న యాక్సెస్, డిజిటల్ వాణిజ్యంలో చొచ్చుకుపోవడంలో వ్యత్యాసం అధికంగా ఉందని డబ్ల్యూటీఓ డైరెక్టర్ జనరల్ న్గోజీ ఒకోంజో-ఇవేలా అన్నారు. నివేదిక ప్రకారం, 2040 నాటికి ఏఐ వాణిజ్యం, స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) గణనీయంగా పెరిగేందుకు అవకాశం ఉంది. తక్కువ, మధ్య, అధిక-ఆదాయ దేశాల మధ్య వివిధ స్థాయిలలో పాలసీలు, సాంకేతికత ఆధారంగా ప్రపంచ వాణిజ్యం 34-37 శాతం మేర పెరుగుతుందని అంచనా. తక్కువ, మధ్య-ఆదాయ ఆర్థిక వ్యవస్థలు అధిక-ఆదాయ ఆర్థిక వ్యవస్థలతో తమ డిజిటల్ మౌలిక సదుపాయాల అంతరాన్ని 50 శాతం తగ్గించుకుని, ఏఐని మరింత విస్తృతంగా వినియోగిస్తే, ఈ ఆర్థిక వ్యవస్థల(తక్కువ, మధ్య దేశాల) ఆదాయాలు వరుసగా 15 శాతం, 14 శాతం పెరుగుతాయని నివేదిక పేర్కొంది.

# అందంతో గత్తర లేపుతున్న మడోన్నా సెబాస్టియన్.

మన గళం, : అందాల భామ మడోన్నా సెబాస్టియన్.. ఈ అమ్మడు అక్టోబర్ 1, 1992న కేరళలోని చెరుపుజలో జన్మించింది. ఈ ముద్దుగుమ్మ బెంగుళూరులోని క్రైస్ట్ యూనివర్శిటీ నుంచి బిజినెస్ స్టడీలో పట్టా అందుకుంది. ఈ అమ్మడు మొదట మలయాళంలో విడుదలైన ఒక మ్యూజిక్ షోలో యాంకర్‌గా పని చేసింది. ఈ షో ద్వారా ఫేమస్ అయ్యి తొలిసారి సినిమాల్లో నటించే అవకాశం అందుకుంది. అలాగే సినిమాల్లోనూ మంచి సక్సెస్ అందుకుంది. ఇదిలా ఉంటే అల్ఫోన్స్ దర్శకత్వంలో నివిన్ పౌలీ, సాయి పల్లవి, మడోనా, అనుపమ పరమేశ్వరన్ జంటగా నటించిన "ప్రేమమ్" చిత్రం 2015లో విడుదలైంది. ఈ చిత్రం మలయాళంలోనే కాకుండా తమిళం, తెలుగు భాషల్లో కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంది. దీని తరువాత, ఆమె 2016లో నలన్ కుమారస్వామి దర్శకత్వం వహించిన విజయ్ సేతుపతి చిత్రం వాలంతుమ్ పార్థియంతో తమిళ తెరపైకి అడుగుపెట్టింది. ఇక తెలుగులో నాగ చైతన్య నటించిన ప్రేమమ్ సినిమాతో పరిచయం అయ్యింది. చాలా కాలం తర్వాత నాని హీరోగా నటించిన శ్యామ్ సింగరాయ్ సినిమాలో నటించింది. ప్రస్తుతం మడోనా తెలుగు సినిమాల కంటే తమిళ్, మలయాళ సినిమాల పైనే ఎక్కువ దృష్టి పెట్టింది. అక్కడ వరుసగా సినిమాలు చేస్తోంది. ఇక సోషల్ మీడియాలో ఫోటోలు షేర్ చేస్తూ ఆకట్టుకుంటోంది ఈ అమ్మడు.



# టన్నెల్.. సెప్టెంబర్ 19న థియేటర్లలో




మన గళం, తమిళంలో విజయం సాధించిన క్రైమ్-సస్పెన్స్ థ్రిల్లర్ 'టన్నెల్' ఇప్పుడు తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అథర్వా మురళీ ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రం సెప్టెంబర్ 19న గ్రాండ్‌గా విడుదల కానుంది. రవీంద్ర మాధవ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో లావణ్య త్రిపాఠి కథానాయికగా, అశ్విన్ కాకుమాను విలన్‌గా నటించారు. ఈ చిత్రాన్ని తెలుగులో లచ్చురామ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఎ. రాజు నాయక్ భవ్యంగా విడుదల చేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన తెలుగు ట్రైలర్ ప్రేక్షకుల నుంచి మంచి స్పందన అందుకుంది. ట్రైలర్ చూస్తేనే సినిమా ఇంటెన్స్ యాక్షన్, గ్రిప్పింగ్ స్క్రీన్‌ప్లే, సస్పెన్స్ తో నిండి ఉన్న థ్రిల్లర్ అనే అంచనాలు ఏర్పడ్డాయి. తాజాగా ఈ సినిమాకు సెన్సార్ కార్యక్రమాలు పూర్తియ్యాయి. యూ/ఏ సర్టిఫికేట్ అందుకున్న ఈ చిత్రాన్ని సెన్సార్ సభ్యులు ప్రశంసించారు."సినిమా ఆద్యంతం ఆకట్టుకునేలా ఉంది. కేవలం థ్రిల్ మాత్రమే కాదు, ఓ మంచి మెసేజ్‌ను కూడా బలంగా ఇచ్చే ప్రయత్నం చేశారు" అని వారు వ్యాఖ్యానించారు. తమిళంలో అథర్వా-లావణ్య కాంబినేషన్ ప్రేక్షకులను ఆకట్టుకున్న తరహాలో, ఇప్పుడు అదే కాంబో తెలుగు ఆడియెన్స్‌ను కూడా అలరించనుంది. ఇందులోని యాక్షన్ సీక్వెన్స్‌లు, టేకింగ్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాకు హైలైట్‌గా నిలిచే అవకాశముంది. ఈ చిత్రానికి సంగీతం జస్టిన్ ప్రభాకరన్, సినిమాటోగ్రఫీ శక్తి శరవణన్, ఎడిటింగ్ కలైవానన్ నిర్వహించారు. సెప్టెంబర్ 19న తెలుగు ప్రేక్షకుల కోసం 'టన్నెల్' థియేటర్లలో అడుగు పెట్టనుంది.

# 'సుందరకాండ' డిజిటల్ ఎంట్రీకి తేదీ లాక్

మన గళం, టాలీవుడ్ యంగ్ హీరో నారా రోహిత్ ప్రధాన పాత్రలో నటించిన "సుందరకాండ" చిత్రం ఆగష్టు 27న గ్రాండ్ గా విడుదల అయ్యింది. ఈ సినిమాకి విడుదలైన అన్ని చోట్ల మిశ్రమ సమీక్షలని అందుకుంది. ఈ చిత్రానికి వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో రోహిత్ సరసన వృతి వాఘని కథానాయికగా నటిస్తుండగా, శ్రీ దేవి విజయ్ కుమార్ ఆమె తల్లిగా నటించారు. ఈ సినిమా యొక్క డిజిటల్ స్ట్రీమింగ్ రైట్స్ ని జియో హాట్ స్టార్ సొంతం చేసుకుంది. తాజాగా ఇప్పుడు, ఈ చిత్రం సెప్టెంబర్ 23న తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడలో ప్రసారానికి అందుబాటులోకి రానున్నట్లు స్ట్రీమింగ్ ప్లాట్ఫారం ప్రాకటించింది. ఈ విషయాన్ని తెలియజేసేందుకు డిజిటల్ ప్లాట్ఫారం సోషల్ మీడియాలో స్పెషల్ పోస్టర్ ని విడుదల చేసింది. ఈ చిత్రంలో నరేష్ విజయ కృష్ణ, వాసుకి ఆనంద్, అభినవ్, సత్య, లక్ష్మి, సునైనా కీలక పాత్రలు పోషించనున్నారు. ఈ చిత్రానికి సందీప్ ఎగ్జిక్యూటివ్ నిర్మాత కాగా, రాజేష్ పెంటకోట ప్రొడక్షన్ డిజైనర్, రోహన్ చిల్లాలే ఎడిటర్ గా ఉన్నారు. ఈ చిత్రానికి లియోన్ జేమ్స్ సంగీతాన్ని సమకూరుస్తుండగా, ప్రదీష్ ఎమ్ వర్మ చిత్ర విజువల్స్‌ను సంగ్రహించారు. సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి మరియు రాకేష్ మహంకాళ్ళ త్రయం ఈ సినిమాని నిర్మించారు.




## మ్యాచ్ ఆడతాం..
## ప్రారంభ సమయాన్ని గంటసేపు పొడిగించండి..!



మన గళం, : ఆసియాకప్ 2025లో పాకిస్థాన్-యూఏఈ మ్యాచ్‌కు ముందు దుబాయ్‌లో నాటకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. భారత్ చేతిలో చిత్తుగా ఓడిపోయిన తర్వాత చెలరేగిన షేక్ హ్యాండ్ వివాదంపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు .. మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్‌కు ఫిర్యాదు చేసింది. కానీ ఆయన సరిగా స్పందించలేదని.. పీసీబీ .. ఐసీసీకి ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదును ఐసీసీ తిరస్కరించింది. ఆ తర్వాత రెండోసారి పాకిస్థాన్.. ఐసీసీకి మెయిల్ చేసింది. రిఫరీని పాక్, యూఏఈ మ్యాచ్ నుంచి తొలగించాలని డిమాండ్ చేసింది. లేని పక్షంలో మ్యాచ్ ఆడబోమని స్పష్టం చేసింది. కానీ ఐసీసీ రెండోసారి కూడా పీసీబీ అభ్యర్థనను తిరస్కరించింది. ఐసీసీ చర్యలను పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అవమానంగా భావించింది. దీంతో యూఏఈతో మ్యాచ్ ఆడబోమని భీష్మించుకుని కూర్చుంది. షెడ్యూల్ ప్రకారం పాక్, యూఏఈ మ్యాచ్ దుబాయ్ వేదికగా రాత్రి 8 గంటలకు ప్రారంభం కావాల్సింది. ఈ నేపథ్యంలో ఆరు గంటలకే.. యూఏఈ ఆటగాళ్లు స్టేడియానికి బయలుదేరారు. కానీ పాకిస్థాన్ క్రికెట్ బోర్డు మాత్రం తమ ఆటగాళ్లంతా హెూటల్‌లోనే ఉండాలని ఆదేశించింది. ఈ మ్యాచ్‌ను పాకిస్థాన్ క్రికెట్ బోర్డు బహిష్కరించిందని ఆ దేశ మీడియాలో వార్తలు సైతం వచ్చాయి. దీంతో సుమారు రాత్రి 7 గంటల వరకు కూడా వారంతా హెూటల్‌లోనే ఉన్నారు. ఫలితంగా మ్యాచ్ జరుగుతుందా? లేదా అనే ప్రశ్నలు తలెత్తాయి. కానీ దుబాయ్‌లో ప్రస్తుతం కీలక భేటీ జరుగుతోంది. పాకిస్థాన్ ఆటగాళ్లంతా స్టేడియానికి వెళ్లాలని ఇందులో కోరినట్లు తెలుస్తోంది. కానీ మొండిపట్టు పట్టిన పాక్.. హెూటల్‌లోనే ఉండాలని తమ ఆటగాళ్లకు చెప్పింది. అయితే తాజాగా ఆ జట్టు కాస్త వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది. మ్యాచ్ ప్రారంభ సమయ్ని గంట సేపు పొడిగించాలని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు.. ఆసియాకప్ నిర్వహకులను కోరినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం పాకిస్థాన్ ఆటగాళ్లు సైతం హెూటల్‌ను వీడి స్టేడియానికి బయలుదేరినట్లు సమాచారం. బుధవారం సాయంత్రమే ఆటగాళ్ల కిట్‌లు స్టేడియానికి చేరాయి. ప్రస్తుతం చర్చలు ఇంకా జరుగుతున్నాయి. కానీ అవి సానుకూలంగానే ముగిసే అవకాశం ఉందని తెలుస్తోంది. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. పీసీబీ అభ్యర్థనను ఆసియాకప్ నిర్వహకులు అంగీకరిస్తే.. మ్యాచ్ గంట ఆలస్యంగా అంటే రాత్రి 9 గంటలకు ప్రారంభం కానుంది.

# సర్జరీతో జట్టుకు దూరమైన సాంట్నర్..

మన గళం, : పేరుతో పరిమిత ఓవర్ల సిరీస్‌కు ముందు భారీ ఎదురు దెబ్బఆస్ట్రేలియాతో జరగబోయే పరిమిత ఓవర్ల సిరీస్‌కు ముందు న్యూజిలాండ్ జట్టుకు చేదు వార్త అందింది. టీమ్స్‌లో వైట్‌బాల్ ఫార్మాట్‌కు రెగ్యులర్ కెప్టెన్‌గా ఉన్న మిచెల్ సాంట్నర్ జట్టుకు దూరం కానున్నాడు. శస్త్రచికిత్స అవసరం కావడంతో ఆయన ఈ సిరీస్‌కు అందుబాటులో ఉండలేడు. న్యూజిలాండ్ క్రికెట్ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. సాంట్నర్ గైర్హాజరైన నేపథ్యంలో మైకేల్ బ్రాస్‌వెల్ జట్టును ముందుండి నడిపించనున్నాడు. ఈ నిర్ణయం చాపెల్-హెడ్లీ టీ20 సిరీస్ జట్టు ప్రకటించిన సమయంలో వెల్లడైంది. బ్రాస్‌వెల్‌కు ఇది తొలి సారి కాదు - గతంలో కూడా అతను తాత్కాలిక కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టి మంచి నాయకత్వాన్ని చూపించాడు. ప్రస్తుత సిరీస్ బ్రాస్‌వెల్‌కి తన నాయకత్వ నైపుణ్యాలను మరింత మెరుగు పరుచుకునే అవకాశాన్ని ఇస్తుంది. ఒక వైపు ప్రధాన కెప్టెన్ గైర్హాజరైతే, మరోవైపు మిడిలార్డర్ బ్యాటింగ్ అండ్ స్పిన్ ఆల్‌రౌండ్ రోల్‌లో అతని పాత్ర మరింత కీలకమవుతుంది. అతని నేతృత్వంలో జట్టు ఏ విధంగా ప్రతిస్పందిస్తుందో చూడాల్సిందే. ఇప్పటికే ఆసక్తికరంగా మారిన న్యూజిలాండ్-ఆస్ట్రేలియా పరిమిత ఓవర్ల సిరీస్‌కు ఈ కెప్టెన్సీ మార్పు మరింత ఉత్కంఠను కలిగిస్తోంది. సాంట్నర్ లేనందున జట్టులో కొన్ని వ్యూహాత్మక మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది. ఇక బ్రాస్‌వెల్ నాయకత్వంలో కివీస్ ఎలా రాణిస్తారో చూడాలి.



# ఫైనల్‌కు నీరజ్ చోప్రా తొలి ప్రయత్నంతోనే బెర్త్

మన గళం, : భారత స్టార్ జావెలిన్ స్టార్ నీరజ్ చోప్రా తొలి ప్రయత్నంలోనే ఫైనల్ బెర్త్ దక్కించుకున్నాడు. జపాన్‌లోని టోక్యో వేదికగా జరుగుతున్న ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా బుధవారం జరిగిన క్వాలిఫైయింగ్ రౌండ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ నీరజ్ చోప్రా తన తొలి ప్రయత్నంలోనే ఈ ఘనత సాధించాడు. ఫైనల్‌కు అర్హత మార్క్ 84.50 మీటర్లను దాటాడు. నీరజ్ చోప్రా తొలి ప్రయత్నంలో బల్లెం 84.85 మీటర్ల దూరం విసిరి సునాయాసంగా ఫైనల్లోకి అడుగుపెట్టారు. నీరజ్ చోప్రా తన గ్రూపులో ఉన్న ఆరుగురు అథ్లెట్లలో మొదటి రౌండ్‌లోనే నేరుగా ఫైనల్‌కు అర్హత సాధించిన ఏకైక ఆటగాడు. ఈ అద్భుతమైన ప్రదర్శనతో నీరజ్ చోప్రా ఫైనల్ పోటీ కోసం గురువారం బరిలోకి దిగనున్నాడు. నీరజ్ చోప్రాతో పాటు పాకిస్తాన్‌కు చెందిన అర్షాద్ నదీమ్ కూడా ఫైనల్లో చేరాడు. భారత్‌కు చెందిన మరో జావెలిన్ త్రోయర్ సచిన్ యాదవ్(83.67మీ.) 10వ స్థానంలో నిలిచి ఫైనల్‌కు అర్హత సాధించాడు. టాప్-12లో నిలిచిన త్రోయర్ల మధ్య నేడు పతక పోటీ జరగనుంది. పారిస్ ఒలింపిక్స్ తర్వాత ఆర్షాద్ నదీమ్, నీరజ్ చోప్రా ముఖాముఖి తలపడడం ఇదే తొలిజారి. ఆ ఒలింపిక్స్‌లో అర్షాద్ నదీమ్ 92.97 మీటర్ల త్రోతో గోల్డ్ గెలుచుకోగా.. నీరజ్ చోప్రా 89.45 మీటర్ల త్రోతో రజతంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది.



Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310